



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

జిల్లాల అనుబంధం






•సంపుటి : 4 •సంచిక : 235 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ ఆదివారం 22 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# నాట్య మయూరి....







- గజ్జ కడితే నెమలి పిరివిపి నాట్యం ఆడినట్టు
-చదువుతో పాటు అభినయం పై ఆసక్తి
- మోనో యాక్షన్ లో రాణి రుద్రమదేవిగా
- అవార్డులే ఆభరణాలగా
- కంగ్టి నుండి ప్రపంచవ్యాప్తంగా
- బలపురస్కర్ అవార్డుకు నామినేషన్

కోవిడ్ కాలం 2020లో ఆన్లైన్లో తానా నిర్వహించిన తెలుగు సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా మోనో యాక్షన్ లో రాణి రుద్రమదేవి గా 5నిమిషాలు అభినయంతో పాటు డైలాగ్స్ చెప్పడంతో దాదాపు 40 దేశాల నుండి 680 నృత్య కళాకారులు పాల్గొన్న కార్యక్రమంలో విజేతగా నిలిచిన నివేదిత మొదటి బహుమతి సాధించింది. ఎంత క్లిష్టమైన భంగిమలో అయినా కొన్ని క్షణాలు పాటు ఉంటూ అభినయించడములో అందె వేసిన చేయి నివేదితది.

**అక్షరవిజేత,కంగ్టి :** గజ్జ కడితే నెమలి ఏ పురివిప్పి నాట్యమాడినట్టు ఉంటుంది ఆ నాట్య మయూరి ఎవరో కాదు సంగారెడ్డి జిల్లా కంగ్టి గ్రామానికి చెందిన వడ్ల దత్తాత్రే, శ్రీలతల కుమార్తె నివేదిత (12). తల్లి గృహిణి , తండ్రి రైల్వే ఉద్యోగి. ఉద్యోగారిత్య హైదరాబాద్ లోని చందానగర్ లో ఉంటున్నారు. తలిదండ్రులకు కూచిపూడి పై మక్కువ ఉండడంతో అప్పుడు ఉన్న ఆర్థికపరిస్థులలో తాము సాధించలేకపోయింది తమ కూతురి నేర్పించాలనే వారి సంకల్పానికి తోడు నివదిత యొక్క పట్టుదల నాట్యం వైపు ప్రేరేపించింది. దింతో 5వ ఏటా స్థానిక భారత్ వేదా ఆర్ట్స్ అకాడమీ చేర్చారు. గురువులైన శ్రీనివాస్ ప్రసాద్ , గీత వద్ద నాట్యంలో ఓనమాలు దిద్దుకుని అన్న చందంగా అనతికాలంలోనే తమ అభిరుచితో కూచిపూడి పై నైపుణ్యం సాధించింది.

అత్యంత చిన్నతనంలోనే నాట్యం చేయడం ఆరంభించి నివేదిత తన అభినయంతో ఐదేళ్లకే సభా ప్రవేశం చేసి నాట్యం చేసి మెప్పించి అనేక జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో 250కి పైగా నాట్యాలు చేశారు.

## సంకల్ప బలంతో సాధన

నాట్య ప్రదర్శన , మోనో యాక్షన్ ఏ కాకుండా చదువును సమన్వయం చేసుకుంటు ఉదయం 5 గంటలకు మేల్కొని సాధన చేస్తు , మళ్ళీ సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య నాట్య శిక్షణ వెళ్తుంది. భవిష్యత్తు అంతర్జాతీయ స్థాయిలో ప్రవేశించింది ఇచ్చి కూచిపూడి కి ప్రాధాన్యం కల్పించాలని ఆశయంతో సాధన చేస్తుంది.

## అవార్డులు , ప్రశంసలు......

నివేదిత ప్రస్తుతం గచ్చిబౌలిలోని కేంద్రీయ విద్యాలయంలో 7వ తరగతి చదువుతూ కూచిపూడి పై తనకున్న ఇష్టంతో జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో నృత్యం , మోనో యాక్షన్ లో ఏకకాలంలో రాణిస్తుంది. నృత్య కళా బాల ప్రతిభ మహోత్సవ్ , భారత రంగస్థలం అకాడమీ , అఖిల నటరాజన్ , అంతర సంస్కృతిక సంస్థాన్ , భారతీయ నృత్య కళా సమ్మేళన్ , సంస్కార భారతి , రాష్ట్రీయ కళా మహోత్సవ్ పలు అకాడమీలు నిర్వహించిన పోటీల్లో తనదైన అభినయంతో ప్రతిభ చాటుతూ అలరిస్తూ బహుమతులు జ్ఞాపికలు అందుకుంది.

## అవార్డులు.....

- 2019 లో కల రూప్య రత్న , 2020 లో మోనో యాక్షన్ ప్రపంచవిజేత
- 2021 లో కల కుసుమం , 2022 లో ప్రౌడ్ ఐకాన్ గా
- 2023 లో ఐసిఎండిఏ నుండి 10 వరల్డ్ రికార్డ్స్
- 2024 లో మహానంది జాతీయ పురస్కారం అదేవిధంగా బాల కళాశ్రీ నృత్య పురస్కారం

# ఐటీఐలో సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి..

## ముఖ్యమంత్రి ఆదేశాలు



**అక్షర విజేత తెలంగాణ** మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆయా కోర్సులకు అవసరమైన సిలబస్ రూపకల్పనకు ఓ కమిటీని నియమించి, నిపుణులు, విద్యావేత్తల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు. కార్మిక, ఉపాధి కల్పన శాఖ అధికారులతో రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు.

రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చుతున్న నేపథ్యంలో ఎక్కడా సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్త పడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు క్రమం తప్పకుండా చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు.

పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో ఐటీఐ/ ఏటీసీ లేని శాసనసభ నియోజకవర్గాలను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ/ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ/ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధివిధానాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు చేరిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు

**-మహాలక్ష్మి పథకం కింద రూ. 500 లకే గ్యాసు సిలిండర్.**

**-ప్రజాపాలనలో నా వంతు పాత్ర నిర్వర్తిస్తా అజ్జు యాదవ్.**



అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికి మహాలక్ష్మి పథకం అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న లెటర్లను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి,సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అజ్జు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం కేవలం 500 రూపాయలకే ఎల్ పి జి సిలిండర్ను అందించేందుకు మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది.మహిళా సాధికారతతో పాటు వాళ్లపై ఉన్న ఆర్థిక భారంలో పాలుపంచుకోవటం,కట్టెల పొయ్యిల కాలుష్యం నుంచి మహిళలకు విముక్తి కల్పించాలనేది ప్రధాన లక్ష్యం. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రేషన్ కార్డు ఉండి, ప్రస్తుతం.ఎల్ పీ జీ.గ్యాస్ గృహ వినియోగదారులందరూ ఈ పథకానికి అర్హులు.ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసిన కుటుంబాలకు మహాలక్ష్మి పథకం యొక్క ప్రయోజనాలు వర్తిస్తాయి.

గడిచిన మూడు సంవత్సరాల్లో ఆ కుటుంబం వినియోగించిన ఎల్ పి జి సిలిండర్ల సగటు ప్రతిపాదికగా సబ్సిడీ సిలిండర్లకు పరిమితి ఉంటుంది.ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రాష్ట్రంలో ప్రస్తుతం 40 లక్షల మంది అర్హులైన లబ్దిదారులున్నారు.దీంతో దాదాపు 40 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకంలో ప్రయోజనాన్ని అందుకుంటారు.లబ్దిదారులు గ్యాస్ సిలిండర్ పొందేటప్పుడు పూర్తి ధరను చెల్లించాలి.

లబ్దిదారులు రూ.500కు అదనంగా చెల్లించిన డబ్బులను గ్యాస్ మార్కెటింగ్ కంపెనీలు తిరిగి లబ్దిదారుల బ్యాంకు ఖాతాకు డైరెక్ట్ బెనిఫిసియర్ ట్రాన్స్ఫర్ డి బి టి విధానం జమ చేస్తాయి.అర్హులైన లబ్దిదారుల జాబితా,ఏజెన్సీలు పంపిణీ చేసిన సిలిండర్ల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీని ప్రతి నెలా గ్యాస్ మార్కెటింగ్ కంపెనీలకు చెల్లిస్తుందనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు దుగ్యాని వెంకటేశం,ఉపాధ్యక్షులు బైరోజు రమేష్, నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, చింతల రాజు,గాలిపల్లి కనకరాజు,చింతల చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నూతన చట్టాల గురించి అవగాహన కార్యక్రమం




అక్షర విజేత సిద్దిపేట అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు.
గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు.నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి.
త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా శనివారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి.

సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి.

అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ గోపాల్ రెడ్డి, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు

**-మహాలక్ష్మి పథకం కింద రూ. 500 లకే గ్యాసు సిలిండర్.**



అక్షర విజేత సిద్దిపేట ప్రజాపాలనలో నా వంతు పాత్ర నిర్వర్తిస్తా : యువజన కాంగ్రెస్ నాయకులు బొమ్మల ప్రవీణ్ బొమ్మల చంద్రశేఖర్ 37వ వార్డు కాంగ్రెస్ నాయకులు.సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ 37 ఇంటింటికి మహాలక్ష్మి పథకం అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న మహా లక్ష్మి లబ్దిదారులకు గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్ లేఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి,సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బొమ్మల ప్రవీణ్ బొమ్మల చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం కేవలం 500 రూపాయలకే ఎల్ పి జి సిలిండర్ను అందించేందుకు మహాలక్ష్మిపథకాన్ని అమలు చేస్తోంది.మహిళా సాధికారతతో పాటు వాళ్లపై ఉన్న ఆర్థిక భారంలో పాలుపంచుకోవటం,కట్టెల పొయ్యిల కాలుష్యం నుంచి మహిళలకు విముక్తి కల్పించాలనేది ప్రధాన లక్ష్యం,కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రేషన్ కార్డు ఉండి,ప్రస్తుతం.ఎల్ పిజి గ్యాస్ గృహ వినియోగదారులందరూ.ఈ పథకానికి అర్హులు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసిన కుటుంబాలకు మహాలక్ష్మి పథకం యొక్క ప్రయోజనాలు వర్తిస్తాయి.

గడిచిన మూడు సంవత్సరాల్లో ఆ కుటుంబం వినియోగించిన. ఎల్ పి జి సిలిండర్ల సగటు ప్రాతిపదికగా సబ్సిడీ సిలిండర్లకు పరిమితి ఉంటుంది,ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రాష్ట్రంలో ప్రస్తుతం 40 లక్షల మంది అర్హులైన లబ్దిదారులున్నారు,దీంతో దాదాపు 40 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకంలో ప్రయోజనాన్ని అందుకుంటారు, మొదటగా లబ్దిదారులు గ్యాస్ సిలిండర్ పొందేటప్పుడు పూర్తి ధరను చెల్లించాలి,లబ్దిదారులు రూ.500కు అదనంగా చెల్లించిన డబ్బులను గ్యాస్ మార్కెటింగ్ కంపెనీలు తిరిగి లబ్దిదారుల బ్యాంకు ఖాతాకు డైరెక్ట్ బెనిఫిసియర్ ట్రాన్స్ఫర్.డి బి టి. విధానం జమ చేస్తాయి.

అర్హులైన లబ్దిదారుల జాబితా,ఏజెన్సీలు పంపిణీ చేసిన సిలిండర్ల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీని ప్రతి నెల గ్యాస్ మార్కెటింగ్ కంపెనీలకు చెల్లిస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు నక్క రాకేష్ . దువ్వల వంశీకృష్ణ .ముక్క బాబు కతదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ ఏర్పాటు



అక్షర విజేత సిద్దిపేట శనివారం రోజు సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి లో భాగంగా జిల్లా కన్వీనర్ గుడుమల్ల సత్తయ్య, మండల కో.కన్వీనర్ చేగూరి యాదగిరి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వీరప్ప హరానాథ్, ఉపాధ్యక్షుడు మాదుగుల రమేష్, జెనరల్ సెక్రెటరీ మాదుగుల పెంటయ్య కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ చట్టప్రకారం నేరం



అక్షర విజేత సిద్దిపేట కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే. ఈ సంవత్సరం 2024 జనవరి నుండి 21 శనివారం రోజు వరకు మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై 798 కేసులు నమోదు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ వల్ల ఎంతోమంది పిల్లలు చనిపోవడం క్షతగాత్రులు కావడం జరుగుతుందన్నారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలను ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులు త్రివ మానసిక క్షోభకు గురవుతున్నారు. ఎంతమంది వచ్చి ఓదార్చిన వారి కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎవరూ పూరించలేరు. మైనర్ డ్రైవింగ్ వల్ల సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, పట్టణాలలో మరియు గ్రామాలలో కూడా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది క్షతగాత్రులైనారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ట్రాఫిక్ సిబ్బందికి మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

మైనర్ డ్రైవింగ్ చేసే వారికి, వాహనాలు ఇచ్చిన వారి తల్లిదండ్రులకు సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది.మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మరియు ట్రాఫిక్ సిబ్బంది, స్కూల్లలో కాలేజీలలో విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేయడం జరుగుతుందని కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు సూచించారు.ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడే బాధపడే వలసి వస్తుందని తెలిపారు. చిన్నప్పటినుండి అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు ఏర్పడుతుందన్నారు. మైనర్లకు వారి కుటుంబ సభ్యులు మరియు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా

# పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-కాంగ్రెస్ నంగునూరు మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్**



అక్షర విజేత, నంగునూర్:- నంగునూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ లబ్దిదారులకు కార్డులు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్ హాజరై వారి చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంగునూర్ మండల పార్టీ సీనియర్ నాయకుల సందెబోయిన్ తిరుపతి యాదవ్ గ్రామ కార్యదర్శి హర్షద్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి కాంగ్రెస్ పార్టీ నాయకులు నరశీములు నారాయణ్ రెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**అక్షర విజేత సిద్దిపేట** శనివారం రోజు సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో చెట్ల చుట్టూ ఉన్న గడ్డి పిచ్చి మొక్కలను వేస్ట్ పేపర్లను మొత్తం తొలగించి మొక్కలకు పాదులు తయారు చేయడం జరిగింది.ఇప్పటినుండి ప్రతి శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

పచ్చదనం పరిశుభ్రత ఆహ్లాదకరమైన వాతావరణం మనిషి మనుగడకు చాలా ముఖ్యమని స్వచ్ఛమైన గాలి ద్వారా మనిషి జీవన పరిమాణాలు వృద్ధి చెందుతాయని తెలిపారు.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కూడా 5ఎస్ ఇంప్లిమెంటేషన్ ప్రకారం రికార్డ్స్ మరియు చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత సిబ్బంది తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు ఉమేష్, హెడ్ ఆంజనేయులు, రాజిరెడ్డి మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ఆటో కార్మిక విభాగం అధ్యక్షులు సిద్దేశ్వర్ గౌడ్

**-ప్రభుత్వ నిర్ణయంతో జీవనోపాధి కోల్పోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి**



**అక్షర విజేత నంగనూరు:-** అబద్ధపు ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు పూర్తిరుణమాఫీ చేయమని శాంతియుతంగా ధర్నాలు చేస్తే రైతు కార్మికుల పైన కేసులు విద్యార్థులు ఉద్యోగ అవకాశం కల్పించమని అడిగితే వారి పైన అక్రమ కేసులు టీఆర్ఎస్ కార్యకర్తల పైన దాడులు హౌస్ అరెస్టు చేస్తున్నారు.ఆటో కార్మికుల బతుకు తెరువు ఆగమైపోయింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఫ్రీ టికెట్ కల్పించారు. మేము వద్దు అని అనడం లేదు. కానీ ఆటో కార్మికులను కూడా ఆలోచించి జీవనోపాధి కల్పించమని కోరుతున్నాం. ఆటో టాక్సీ డ్రైవర్లకు జీవనోపాధి లేక ఆటోల ఫైనాన్స్ కట్టలేక మనోధైర్యం కోల్పోయి ఆత్మహత్య చేసుకొని మరణించిన పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం. మరణించిన కార్మికులకు ఎక్స్గ్రేషియా ఇవ్వకుండా వారి కుటుంబాలు రోడ్ల పైన పడ్డా కూడా పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. ఆటో భృతి కింద సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తానన్న హామీని మర్చిపోయినారు కాబట్టి. రాష్ట్ర ఆటో సంఘం అధ్యక్షులు వేముల మారయ్య. పిలుపుమేరకు రేపు 22 తారీకు ఆదివారం చలో హైదరాబాద్ ఆటో భారీ ధర్నాకు శాంతియుతంగా ధర్నా చేయడానికి పాల్గొనడం జరుగుతుందికాబట్టి. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులకు ఇస్తానన్న హామీలు వెంటనే నెరవేర్చాలన్న ఉద్దేశంతో మండల కార్మిక సంఘం. ఆటో కార్మిక విభాగం అధ్యక్షులు గోనెపల్లి సిద్దేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఇట్టి ప్రోగ్రాంలో పాల్గొన్నవారు. నంగునూరు గ్రామ ఆటో కమిటీ అధ్యక్షులు బీనాబోయిన మల్లేశం.మండల ఆటో కమిటీ ప్రధాన కార్యదర్శి మల్యాల మల్లేశం. సలహాదారులు వానరాశి హనుమంతు. కార్యదర్శి కోలా యాదగిరి గౌడ్. మండల కమిటీ సభ్యులు మల్యాల మహేందర్.అప్పిసా ఆంజనేయులు. దేవులపల్లి గణేష్. అనారాజు రాజు. అప్పిస నరసింహులు. భీమ్ రెడ్డి లక్ష్మారెడ్డి.గడ్డం సుధాకర్. ఆరే శ్రీనివాస్ గౌడ్.ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.అనురాధ,ఐపిఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఎంహెచ్వో డాక్టర్ పట్ల శ్రీనివాస్,



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి నూతన డిఎంహెచ్వో డాక్టర్ పట్ల శ్రీనివాస్, శనివారం రోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్ ని కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న ప్రభుత్వ వైద్య సేవల గురించి డిఎంహెచ్వో ని అడిగి తెలుసుకున్న డాక్టర్ బి అనురాధ ఐపిఎస్.

# కమిషనర్ అశ్రిత్ కుమార్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటన



**అక్షర విజేత సిద్దిపేట** మొదటగా ఉదయాన్నే కోమటి చెరువు పై పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. 20 వార్డులో మురికి కాలువ పైన ఉన్నటువంటి కల్వర్టు ఎత్తును పెంచాలని తద్వారా నీటి ప్రవాహం సాఫీగా జరుగుతుందన్నారు. మురికి కాలువ నిర్మాణం అసంపూర్తిగా ఉండటం గమనించి వెంటనే మురికి కాలువ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మురికి కాలువ చుట్టూ ఉన్న పిచ్చి గడ్డి తొలగించి,మురికి కాలువ వద్ద ఉన్నటువంటి మట్టిని తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ నీ ఆదేశించారు.వార్డులో పర్యటిస్తుండగా అపార్ట్మెంట్ వారి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఛాంబర్ నుండి నీరు రావడం గమనించి అపార్ట్మెంట్ వారిని పిలిచి టాయిలెట్స్ లలో ప్యాంపర్,కవర్స్ వంటివి వేయకూడదని వాటి వలన ఛాంబర్ లో నీరు సరఫరా కాకుండా సమస్యలు తలెత్తుతాయని అవగాహన కల్పించారు.

23 వార్డులో నూతనంగా గృహ నిర్మాణం చేపడుతున్న వారు నీరు బయటకు వెళ్ళటానికి మార్గం లేకపోవడం తో అట్టి నీటిని పైప్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఛాంబర్ లోకి వదులుతున్నారన్న ఫిర్యాదు రావడంతో వెంటనే అక్కడికి వెళ్లి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఛాంబర్ లోకి నిర్మాణ దశలో ఉన్నటువంటి నీటిని వదిలితే మట్టి,సిమెంట్ ఛాంబర్ లో పేరుకుపోయి నీటి సరఫరా కి సమస్యలు తలెత్తుతాయని వెంటనే తొలగింప చేశారు. మరోసారి పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.3 వార్డు కాకతీయ నగర్ లో మొరం వేయించాలని కమిషన్ దృష్టికి వంగ తిరుమల్ రెడ్డి తీసుకోవచ్చారు.కుంగిపోయిన సీసీ రోడ్డు మరమ్మత్తులు చేపించలన్నారు.

అనంతరం రెండు పడక గదుల వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ఉందని ఫిర్యాదు రాగ వెంటనే వెళ్లి పరిశీలించారు. నీటి ప్రవాహం బయటికి రాకుండా ఉండేలా సమస్య పరిష్కరించాలని ఏ ఈ ని ఆదేశించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కడవేర్గు రాజనర్సు కౌన్సిల్ సభ్యులు రియజుద్దిన్,నాయిని చంద్రం,నాయకం లక్ష్మణ్ మరియు వంగ తిరుమల్ రెడ్డి,మున్సిపల్ ఎ ఈ లు,సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ 12.వ. వర్ధంతిని ఘనంగా నిర్వహించారు

**అక్షర విజేత మందమర్రి** మంచిర్యాల జిల్లా మందమర్రి లో తెలంగాణ ఉద్యమం తొలి తరం నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు మందమర్రి అంగడి బజార్ లోని పద్మశాలి భవన్ లో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చిల్లగాని సుదర్శన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాకు చెందిన కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యక్తిగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని మంచిర్యాల్ జిల్లా కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మందమర్రి పద్మశాలి సంఘ అధ్యక్షులు చిలగాని సుదర్శన్ గౌరవ అధ్యక్షులు శ్రీ కొంపెల్లి రమేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి శసామల సత్యనారాయణ కోశాధికారి. గాదాసు శంకరయ్య మెండే భాస్కర్



యేనగంటి సత్యనారాయణ పత్తిపాక రవీందర్ వేముల పోషమల్లు ఉడుత చెంద్రమోగిలి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి
- జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**అక్షర విజేత మరిపెడ:-** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శనివారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామం మర్రిగూడెంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ఇంటి లోపల, బయట పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

పగటి పూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని, ఈ దోమ మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతుందన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఇంటి పరిసరాల ప్రాంతాల్లో ఉండే కుండీలు, కూలర్లలో, ఉపయోగంలేని వస్తువుల్లో నీటి నిల్వలను తొలగించాలన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు.

నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని, ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.

నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఏఎన్ఎం చంద్రకళ, ఎంఎల్ హెచ్ పి తరుణి, సంస్థ కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర దోనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్తలు గణిత,జ్యోతి, మాధవి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, ఉష కుమ్మరికుంట్ల సమ్మక్క, మాచర్ల వీరభద్రం, కారోబార్ అలువాల యాదగిరి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సి వర్గీకరణ విజయోత్సవ సభ, విజయ వంతం...

**-టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజ్ మాదిగ.**




**అక్షర విజేత / మరికల్.** రాష్ట కార్యదర్శి జోగు రామస్వామి మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర విజయోత్సవ సభ శనివారం ఘనంగా నిర్వహించారు.మూడు దశాబ్దాల సుదీర్ఘ సామాజిక ఉద్యమానికి అలుపెరుగని పోరాటానికి సామాజిక న్యాయం ఉంది అని సామాజిక న్యాయం అమలు కావాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును స్వాగతిస్తూ ఎస్ సి వర్గీకరణ విజయోత్సవ సభ శనివారం సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్ మరికల్ మండల కేంద్రంలో, ఘనంగా నిర్వహించడం జరుగింది.మరికల్ మండలం నుండి కాక పేట జిల్లా మొత్తం నుండి మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేస్యారు. సంస్కృతిక కార్యక్రమాలతో సభను ప్రారంభించుకొని ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో తమ పిల్లల భవిష్యత్తు చెక్కబడుతుందని వారన్నారు. రాష్ట్ర కార్యదర్శి జోగు రామస్వామి మాదిగ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోల్ల బాల్ రాజు మాదిగ , మండల TMRPS నాయకులు సీమ మాసన్న, బాలకృష్ణ,సీమ గోపాల్ , సీమ శివ కుమార్,గూబ నర్సింలు, సీమ రాఘవేందర్,సీమ బాలకృష్ణ ,గుండు నరసింహ ,వెంకట్ రాములు ,రాజు ,కథలప్ప చంద్రయ్య ,బాలయ్య, సతీష్, కే.రాజు,నాగేషు, రాములు. వివిధ గ్రామాల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట్ జిల్లా కోర్టులో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం



**అక్షర విజేత సిద్దిపేట** వారు మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు నేడు జిల్లా కోర్టులో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పట్టణ ప్రజలు సైతం స్వచ్ఛతా హి సేవలో కార్యక్రమాలలో పాల్గొని వారు కూడా వారి ఇంటిలో, అవరణలో,వీధిలో చెత్త లేకుండా శుభ్రం చేసుకోవాలని క్లీన్లి నెస్ ఇస్ గాడ్లినేస్ అన్నట్లు ప్రతి వార్డులో ఇట్టి స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

సుప్రీం కోర్టు నుండి మాకు సూచనలు సైతం ఉన్నందున నేడు జిల్లా కోర్టులో సైతం పలు విషయాలకు సంబంధించిన సమావేశాలు ఉన్నందున నేడు అందరం కలిసి ఇట్టి స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎవరో చెప్తే చేయటం కాదని మనమంతా కూడా స్వచ్ఛందంగా పాల్గొని చేయాలన్నారు. పూర్వం మన పరిసరాల పరిశుభ్రత మనమే చూసుకునే వారిమన్నారు.

ఇట్టి స్వచ్ఛతా హి సేవలో కార్యక్రమంలో భాగంగా కమిషనర్ అశ్రిత్ కుమార్ పారిశుధ్య కార్మికులకు మెడికల్ హెల్త్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్మికులు నిత్యం పట్టణ పరిశుభ్రత కై శ్రమిస్తారని వారి ఆరోగ్య భద్రత మన బాధ్యతన్నారు. కోవిడ్ వంటి క్లిష్ట పరిస్తితులలో సైతం వారు పట్టణ పట్టణ పరిశుభ్రత కు కృషి చేశారని గుర్తు చేశారు.కార్యక్రమంలో ఎ ఇ. లు,సానిటరీ ఇన్స్పెక్టర్ లు,న్యాయవాదులు, ఐ టి సి వారు తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛతా హి సేవలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు నేడు సిద్దిపేట జిల్లా కోర్టు లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి మరియు ఇతర న్యాయమూర్తులు , కమిషనర్ అశ్రిత్ కుమార్ కోర్టు ఆవరణలో ప్లాస్టిక్ బాటిల్ లను ,పేపర్ ,కవర్ లను తొలగించటం జరిగింది. కోర్టు అవరనాలో ఉన్న చెత్తను చీపుర్లతో ఊడ్చి తొలగించారు.అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయటం జరిగింది.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం...

**-జిల్లా కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి..**



**అక్షర విజేత/మరికల్** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మరికల్ మండలంలోని గాజులయ్య తాండ, బుడ్డ గాని తాండ , గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, కోకన్వీనర్ కెంచే శ్రీనివాసులు, మండల కన్వీనర్ వేణుగోపాల్ , ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగింది. తండాలు ఇంటింటికి వెళ్లి ఆ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలేమోని రమేష్, వెంకటేష్, మహేష్ శెట్టి ,నిఖిల్, అశోక్, రవి. నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఖరీఫ్ నుంచే సన్న వడ్లకు బోనస్

**-హైడ్రా బలోపేతంకు క్యాబినెట్ నిర్ణయం.**

**- పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం.**

**-వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** రానున్న ఖరీఫ్ సీజన్ నుంచే అన్నదాతలకు క్వింటాల్కు 500 రూపాయల బోనస్ తెలంగాణ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు

శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల పట్ల సానుకూలంగా స్పందించారు.

మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరును , తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతూ క్యాబినెట్ ఆమోదించడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

చెరువులు కుంటలు నాలాల పరిరక్షణకై ఏర్పాటు చేసిన హైడ్రాను పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తూ చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం సాహసోపేత నిర్ణయమని ఎమ్మెల్యే అన్నారు దినదినాభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగర చుట్టూ ఏర్పాటు చేసే ఔటర్ రింగురోడ్డు వరకు రేడియల్ రోడ్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం శుభసూచకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు 24 గంటలు అత్యవసర సేవలు అందించే పోలీస్ లకు ఆరోగ్య భద్రత స్కీం ఏర్పాటు చేయడం పోలీసుల పట్ల ప్రభుత్వాన్నికి ఉన్నా చిత్తశుద్ధిని చాటుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

వైద్యానికి సంబంధించి మెడికల్ కళాశాలలకు 3000 మంది సిబ్బంది నియామకాలకు క్యాబినెట్ ఆమోదం తెలపడం గర్వకారణం అన్నారు



నల్గొండ జిల్లాలోని ఎస్ ఎన్ పి సి ప్రాజెక్టు నిర్మాణం పనులు వేగవంతంగా చేయాలని దీంతో 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఇందుకు కావలసిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని క్యాబినెట్ ఆమోదం నిర్ణయం తీసుకుంది శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి మాన్యశ్రీ యనుముల రేవంత్ రెడ్డి తో పాటు సహచర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధినీ చాటుతాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

# రోడ్డు ఆక్సిడెంట్ ల పైనా ప్రత్యేక దృష్టి పెట్టి ఆక్సిడెంట్ లు జరుగకుండా చూడాలి

**-జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** రోడ్డు యాక్సిడెంట్ ల పైన పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి యాక్సిడెంట్ లు జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పి కే.నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ అధికారులందరితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ ముందుగా జిల్లాలో నమోదు అయిన కేసుల వివరాలను, పెండింగ్ కేసులను అడిగి తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తి చేయాలని అట్టి కేసులను డిఎస్పి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు దృష్టి సారించి వాటిని వెంటనే పూర్తి చేయాలని, పోలీస్ అధికారులందరు రోడ్డు ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు కేసులను తగ్గించుట పైన తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సిసిటివి ల ఏర్పాటు, వెహికిల్ చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్, మట్కా ,జూదం లాంటి అసాంఘిక కార్యకలపాలపైనా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచాలని, ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు జరుగకుండా గ్రామాలలో పట్టణాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, 5ఎస్ పద్దతిని ప్రతి పోలీస్ స్టేషన్ లో పాటించాలని అన్నారు. ఎన్‌బిడబల్యూ లు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపినారు. పాత నేరస్థులు, రౌడీ షీటర్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కౌన్సెలింగ్ లు ఏర్పాటు చేయాలని తెలిపినారు.పోలీస్ స్టేషన్ లలో నమోదైన గ్రేవ్ కేసులలో నిందితులకు తప్పని సరిగా శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలని, మహిళలపైనా జరుగుతున్నా నేరాలు,ఎస్సీ ఎస్‌టి సంబంధిత లాంటి నేరాలపైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని,డైల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని అన్నారు.

ఇట్టి కార్యక్రమం లో అదనపు ఎస్పీ యు రవీందర్ రెడ్డి,తాండూర్, పరిగి, వికారాబాద్ డీఎస్పీ లు జిల్లా ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు, జిల్లా ఎస్ఐ అధికారులు,ఆర్ఐ లు,ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎంఈఓ దేశి రెడ్డి

**అక్షర విజేత నంగునూరు:-** నంగునూరు మండలం జేపీ తండా గ్రామంలో.ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు మంచినీటి సరఫరా డ్రింకింగ్ వాటర కమిటీ సభ్యులు అందరి సమక్షంలో త్రాగునీటినల్లాలు ప్రారంభించిన ఎంఈఓ గ్రామ స్పెషల్ ఆఫీసర్ దేశి రెడ్డి ప్రాథమిక పాఠశాలకు ఒక విద్యా వాలంటరీ కావాలని తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విరాళాలు సేకరించడం జరిగింది పిల్లలకు ఇంకా నాణ్యమైన విద్య కోసం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని తెలిపాముఅంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమం గర్భిణులకు బాలింతలకు గుడ్లు పాలు బలంబృతం పంపించడం జరి గింది అలాగే చిన్నారులకు అక్షర భాష్యం కార్యక్రమం చేయడం జరిగిందిగ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామంలో కావాల్సిన కొన్ని పనులను ఆమోదం తెలిపి రానున్న దసరా పండుగ ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగిందిఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రం కార్యదర్శి సతీష్ శోభారాణి మేడం గ్రామ సర్పంచ్ బిక్షపతి నాయక్ పిట్టల



ఆంజనేయులు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లక్ష్మీ గ్రామ మహిళా సమైక్య సంఘం సభ్యులు అంగన్వాడి టీచర్ కనక లక్ష్మీ ఏఎన్ఎం జ్యోతి వార్డు సభ్యులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**అక్షర విజేత సిద్దిపేట** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో స్వచ్ఛత ప్రతిజ్ఞ మరియు గ్రౌండ్ క్లీనింగ్ చేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత తో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు భానుశివ, మల్లేశం, రాజు మరియు ఐటీసీ వావ్ కోఆర్డినేటర్ ప్రశాంత్ పాల్గొనడం జరిగినది.



# స్వచ్ఛతాహి సేవలో ఎన్ ఎస్ ఎస్

**-అంబేద్కర్ సెంటర్ క్లీన్..స్టార్చ్ కు జలాభిషేకం..**

**-ఎస్ ఐ రమేష్ బాబు**



**అక్షర విజేత : నెల్లికుదురు, మహబూబాబాద్ ప్రతినిధీ** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవ జీజేసి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మసకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన అంబేద్కర్ సెంటర్ పరిశుభ్రం కార్యక్రమంలో ఎస్ ఐ చిర్ర రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లతో కలిసి ఆయన శనివారం పరిసరాలను క్లీన్ చేసి అంబేద్కర్ విగ్రహాన్ని జలంతో అభిషేకం చేసి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ రమేష్ బాబు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ స్టార్చ్, పరిసరాలను పరిశుభ్రం చేయడం పట్ల ఎన్ ఎస్ ఎస్ ను అభినందించారు.జాతి నిర్మాతలను ఆదర్శంగా తీసుకొని దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. చెడు వ్యసనాలను దరిచేరనీయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్,అధ్యాపకులు బంటు కవిరాజు, ముక్కెర ప్రకాష్ బాబు, రఘురాం, భూక్యా నాగేశ్వరరావు, పెద్దూరి వెంకటేశ్వర్లు, కక్కెర్ల రామ్మూర్తి, దూపటి శ్రీనివాస్, ఎనమాల సుధాకర్, లాడే మహేందర్, కందికొండ బాబు, కూన సతీష్, దేశెట్టి యాకన్న, అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్, ఎన్.స్.స్ వాలంటీర్లు మాధవి, వర్షిత, నందీశ్వర్, నవీన్, నరేష్, లోకేష్, శ్రీధర్, రాజేష్, సురేష్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాటం......!!

**- కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్న పెత్తం దారి వ్యవస్థ**

**ఆ గుంపు కు మేస్త్రి కార్మిక శాఖ మంత్రి**

**- పదిహేను సంవ్సరాలుగా తెలంగాణ లో సవరణకు**

**నోచుకోని కాంట్రాక్టు కార్మికుల కనీస వేతన జి. ఓ**

**- లైవ్ స్టేట్ కోఆర్డినేటర్ జాదవ్ రమేష్ నాయక్**



**అక్షర విజేత మరిపెడ:-** మన నిధులు మన నియామకాలు మన నీళ్ళు అని ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం లో మాన ప్రాణాలు అడ్డు పెట్టీ తెలంగాణ కోసం ఉద్యమం లో పాల్గొన్నది తెలంగాణ కాంట్రాక్టు కార్మికులు వారిని విస్మరించిన వెలమల ప్రభుత్వం,వారి మనో భావాలను దెబ్బ తీస్తున్న రెడ్డి ప్రభుత్వం అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ధ్వజం ఎత్తారు.ఇవ్వాలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విభాగాలలో ఔట్ సోర్సింగ్ రక్కసి వచ్చి నిరుద్యోగ యువత యొక్క ఆర్థిక పరిస్థితులను ఆసరా చేసుకొని వారి యొక్క నిపుణత ను వారి శ్రమను ఇటు ప్రభుత్వ కనుసన్నలలో నడుస్తున్న విభాగాలు, అటు ప్రయివేటు రంగం లో నడుస్తున్న పరిశ్రమలు తెలంగాణ లో దోచుకుంటున్నాయి కానీ ఈ తెలంగాణ రాష్ట్ర ము లో గత పదిహేను సంవ్సరాలుగా కనీస వేతన జి.ఓ ను ఇప్పటి వరకు తేవక పోవడం వీరి దోపిడీ కి నాంది అని తెలియచేసారు.ఇవ్వాలా కాంట్రాక్టు కార్మికులు గా ఎస్సీ లు ఎస్టి లు,బీసీ లు అత్యధికముగా ఈ విధముగా శ్రమ దోపిడి కి తెలంగాణ లో గురి అయి చాలి చాలని జీతాలతో కుటుంబాలను నడపలేక పిల్లలకు నాణ్యమయిన చదువులు చదివించలేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. దీని ప్రభుత్వ పెద్దలు గమనించి త్వరిత గతిన పెండింగ్ లో ఉన్న జి. ఓ నువిడుదల చేయాలి అని లంబాడీల ఐక్య వేదిక డిమాండ్ చేస్తుంది అని తెలియ చేసారు.చేయని యెడల ప్రజా సంఘాలతో, కార్మిక సంఘాలతో ఐక్య కార్య చరణను రూపొందిస్తాం అని తెలియ చేసారు.

ఇప్పటికీ అయిన ఈ రాష్ట్రం కార్మిక శాఖ మంత్రి ని నియమించాలి అని అన్ని శాఖ లను ముఖ్య మంత్రి దగ్గర పెట్టుకోకుండా దాని లో అత్యధిక జనాభా కలిగిన తెగ గా ఈ రాష్ట్రము లో ఉన్న లంబాడీల యొక్క ప్రాతినిధ్యం ఉండే లాగా మంత్రి పదవి ఇవ్వాలని అలాగే లంబాడీల వ్యతిరేకి సితక్కను వర్గీకరణ కమిటీ లో పెట్టీ లంబాడీ బిడ్డకు అవకాశం ఇవ్వకుండా చేయడం రేవంత్ రెడ్డి కపట ప్రేమకు నిదర్శనం అని ఘాటుగా స్పందించారు.

ఎస్సీ ,ఎస్టీ,బీసీ ల వర్గీకరణ తో లాభం ఉండదు అని తెలియ చేసారు. దీని ద్వారా కపట ప్రేమ చూపించే కొన్ని కులాలకు మాత్రమే లాభం ఉంటుంది అని తెలియ చేసారు.ఈ దేశం లో కులాల పరముగా,తెగలగా పరముగా , జన గణన జరగాలి కానీ ఇవి చేయకుండా జంతువుల జనాభా లెక్కించడం లో ఈ మనువాద ప్రభుత్వాలు అత్యుత్సాహం చూపిస్తున్నాయి అని , తెలంగాణ లో బీహార్ లాగ అన్ని కులాల జన గణన జరపాలి అని డిమాండ్ చేసారు.తెగల యొక్క,కులాల యొక్క ఆర్థిక స్థితి గతులు,స్థిర చర ఆస్తుల స్థితి గతులు,విద్యా ఆరోగ్య పరము అయిన స్థితి గతులు ఇలా జీవ ప్రమాణిక రేటు నీ నిశ్చయించే ప్రపంచ స్థాయి సాంకేతిక ప్రమానాలను అధ్యయనం చేసిన తరువాత మాత్రమే వర్గీకరణ మీద దృష్టి పెట్టాలి అని అది కూడా జనాభా దామాషా ప్రకారం ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాట ఇవ్వాలి అని ఏ టూ జెడ్ వర్గీకరణ జరగాలి అని డిమాండ్ చేసారు.

# 30 ఏండ్ల నీళ్ల కష్టం తీర్చిన భూపాల్ నాయక్ సీఈఓ డాక్టర్ వివేక్



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలంలోని ఎడ్జెర్ల గ్రామపంచాయతీలో కాలనీ వాసుల గత 30 సంవత్సరాల నుండి తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఎండకాలంలో కిలోమీటర్ దూరం నడిచి వ్యవసాయబావుల నుండి నీరు తెచ్చుకోని జీవనాన్ని గడుపుతున్న పరిస్థితిని ప్రజా సేవకుడు ప్రజల పక్షాన నిలబడే నాయకుడు కిసాన్ పరివార్ అధినేతకు సమస్యను తెలియజేయగానే తక్షణమే స్పందించి కాలనీలో రెండు బోర్లు వేయించారు. అవి సక్సెస్ కావడంతో కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.కిసాన్ పరివార్ సంస్థ సీఈవో వివేక్ శనివారం రోజున ఎడ్జెర్ల గ్రామాన్ని సందర్శించి బోర్లను కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు.అనంతరం సీరోలు మండలంలోని దుబ్బ తండ, నెల్లికుదురు మండలంలోని వాయిలాల ప్రజలకు ఆకేరు వాగు వరద ప్రవాహానికి తీవ్ర నష్టం జరిగి కొన్ని ఇల్లు పాక్షికంగా దెబ్బ తినడంతో పునర్నిర్మానం కోసం కిసాన్ పరివార్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ నిమిత్తం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ప్రజల సమస్యలు తీర్చడమే ఎజెండా అని ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగన్న గౌడ్ మండల ఇన్చార్జిలు విష్ణు నాయక్ కారంపూరి వెంకటేశ్వర్లు వెంకన్న రాంబాబు శంకర్ గణేష్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సబ్సిడీ గ్యాస్ అందే విధంగా చూడాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపట్టిన “ మహాలక్ష్మి పథకం రూ 500లకు వంట గ్యాస్ సిలిండర్ల లో బాగంగా లబ్ది దారులకు వారి పేర్లు, నెంబర్లు సరి చేసుకొనుటకు అవకాశము కల్పి స్తునట్లు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్పిజి వినియోగదారుల వివరాల తప్పులను సవరించవలసిందిగా సంబంధిత ఎల్ పి జి గ్యాస్ ఏజెన్సీలకు లకు ఆదేశాలు జారి చేయడం జరిగిందన్నారు. వినియోగదారుల పేర్లు, నెంబర్లు తప్పుగా ఉన్నచో సంబంధిత గ్యాస్ ఎజేన్సిలకు ఆదార్ కార్డు, రేషన్ కార్డు , బ్యాంక్ పాస్ బుక్ తీసుకొని వెళ్లి ఇకేవైసి నమోదు చెయించుకొని తదుపరి ప్రజా పాలన సేవ కేంద్రములందు వార్డు ఆఫీస్ లలో ఏం పి డి ఓ లతో నమోదు చెయించుకొవలసిందిగా ఆయన సూచించారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి వినియోగదారు,లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# సీసము

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

శ్రీశైల శిఖరాన శివలింగమూర్తివై
భువిన వెలసినట్టి పుణ్యమూర్తి

సాక్షి గణపతియే చక్కగా జూచుచు
భక్తుల బ్రోవగా భవ్యముగను

పాల ధారలు పారు పంచదారనుబోలు
ఆది గురువులంత యచట నుండ

మల్లమ్మ అక్కమ్మ మల్లికార్జును ఛాయ



నెల్లవేళల నుండ నుల్లమలర

తేటగీతి

పాప సంకటముల నుండి పారద్రోలి
మోక్షమివ్వుము మాకెల్ల మోదమలర
కొండ కోనల యందున్న దండి తేడ
ధరణి శ్రీశైల మల్లయ్య! దండమయ్య !

**బండి మల్లికార్జున్**
**వికారాబాద్**

# తాండూర్ జోనల్ ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో ఉల్లాసంగా కొనసాగుతున్న క్రీడా పోటీలు



**అక్షర విజేత, తాండూరు** తాండూర్ జోనల్ ఎస్ జి ఎఫ్, ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల క్రీడలు స్థానిక బషీరాబాద్ మండలం జడ్పీ పాఠశాల మైదానంలో పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. క్రీడలలో, ఖోఖ,వాలీబాల్, కబడ్డీ సీనియర్ ,జూనియర్ విభాగములో పోటీలు జరిగినట్లు నిర్వాహకులు తెలియజేశారు. శు క్రవారం ప్రారంభించారు.ఈ క్రీడలు ఎంఈఓ సుధాకర్ రెడ్డి, పర్యవేక్షణలో నిర్వహించారు. అండర్ జోనల్ ఆధ్వర్యంలో 14 ఖో - ఖో క్రీడా పోటీలలో తాండూరు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల న్యూ నలంద హై స్కూల్ విజేతగా ప్రథమ స్థానం కైవసం తీసుకున్నారు.

న్యూ నలంద హై స్కూల్ కరస్పాండెడ్, చంద్రమోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బృందం సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు అభినందించి బహుమతులు అందజేశారు.

# తండాలో విద్యుత్ స్తంభాలు పునరుద్ధరణ

**అక్షర విజేత మరిపెడ:-** భారీ వర్షాల వల్ల మరిపెడ మండలంలోని సోమ్లా తండా గ్రామపంచాయతీలో కరెంటు స్తంభాలు విరగడంతో తండా ప్రజలకు కరెంట్ అంతరాయం కలిగింది. విద్యుత్ అధికారి రూబీనా కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి తండా ప్రజలకు విద్యుత్ సరఫరా ను అందజేసింది.ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన జిల్లా నాయకులు భూక్యా సుధాకర్ నాయక్,లైన్ మాన్ వేంకన్నా,తండా ప్రజలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పేరు వాడుకోవద్దు

## -ఇసుక అక్రమ దందాపై తక్కలపల్లి రాజు ఫైర్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** ఇసుక అక్రమ దందా చేసేవారు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేరును వాడుకొని చెడ్డపేరు తేవోద్దని..అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు అధికారులను కోరారు. శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఇసుక మాఫియా ముఠాగా ఏర్పడిన కొందరు వ్యక్తులు అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ.. ఆయనకు చెడ్డ పేరు తేవడానికి కొందరు వ్యక్తులు కుట్రలు పన్నుతున్నారని రాజు మండిపడ్డారు. అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజలపై ఉందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వాగుల సమీపంలోని గ్రామాల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని అధికారులను కోరారని, కానీ ఎమ్మెల్యేకు చెడ్డపేరు తేవాలనే సంకల్పంతో ప్రతిపక్ష నాయకులు కొందరు వ్యక్తులతో ఇసుక మాఫియా ముఠాను ఏర్పాటు చేయించి..రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా బయటకు తరలిస్తూ..సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ తతంగాన్నంతా ప్రజలు గమనించాలని, ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియా ముఠాపై కన్నేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు చెబుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరించే ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది కొండ లక్ష్మణ్ బాపూజీ.!

## -పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బొద్దు బిక్షపతి!!



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని కోదండ రామస్వామి దేవాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పద్మశాలి లు ఘనంగా వర్ధంతి జరిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బొద్దు బిక్షపతి మాట్లాడుతూ స్వ రాష్ట్రం కోసంపరితపించిన తెలంగాణ వాది, నిబద్ధత రాజకీయవేత స్వాతంత్ర సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బొద్దు బిక్షపతి, పల్లె వీరేష్, బొద్దు పెద్ద నరసింహులు, బొద్దు చిన్న నరసింహులు, గడ్డం రాజు, సెల్వేరి వీరేశం, భీమనపల్లి మురళి, బొద్దు రవి అన్న, తదితరులు కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.

# ఏడవ వార్డులో బిజెపి సభ్యత్వ నమోదు కౌన్సిలర్ అనిత బాలాజీ సూత్రావే.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** భైంసా పట్టణంలోని వార్డ్ నెంబర్ 7 డబ్బా గల్లీలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమములో ప్రతి ఒక్కరికి సభ్యులుగా చేర్పించిన కౌన్సిలర్ అనిత బాలాజీ సూత్రావే భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకొని నరేంద్ర మోడీ బలపరచాలని విన్నపము అని అన్నారు. పట్టణంలోనీ ఏడవ వర్దు డబ్బా గల్లీలో కౌన్సిలర్ అనిత బాలాజీ సూత్రావే ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గల్లి వాసులు విచ్చేశారు వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 2వ తేదీన మన ప్రియతమ నాయకులు భారత ప్రధాని అయిన నరేంద్ర మోడీ గారు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదును చేసుకొని లాంఛనంగా ప్రారంభించారు.ప్రతి పోలింగ్ బూత్ లోను 200 భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగాలని ప్రతి కార్యకర్త రోజుకు రెండు గంటలు పని చేయాలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని గతంలో 12 కోట్ల సభ్యత్వం ఈ దేశంలో తీసుకున్నారని తెలిపారు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశం కోసం ధర్మం కోసం పనిచేసే ఏకైక పార్టీ అని ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త దేశం మొదట ఆ తర్వాతే పార్టీ ఆ తర్వాతే వ్యక్తిగతం అనే ప్రతి కార్యకర్త ఈ విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు గల్లి వాసులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తి, వివక్షకు తావులేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-ప్రజల్లో మానవత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది**

**-అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలి**

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** సమాజ మార్పులో భాగంగా ప్రజల్లో సమానత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షన జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ , ఎస్టీల అత్యాచారాల కేసులకు సంబంధించిన విషయాలపై సమీక్షించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మాట్లాడుతూ... నేర ప్రవృత్తి, వివక్షకు తావులేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని ఆయన తెలిపారు. అత్యాచార కేసులకు సంబంధించి పోలీస్ అధికారుల సహకారం తీసుకుంటూ సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డివిఎంసి సభ్యులకు సూచించారు. దళితులు ఎలాంటి వివక్షకు గురికాకుండా, వారిలో మనస్థైర్యాన్ని పెంపొందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం ప్రాముఖ్యతను కళాబృందాల ద్వారా అవగాహన కల్పించాలని ఆయన అధికారులు సూచించారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావునీయకుండా నిష్పక్షపాతంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని అతి తొందరలో ఇవ్వడం జరుగుతుందని సభాపతి హామీ ఇచ్చారు. జిల్లాలో కేసులను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా డివిఎంసి సమావేశాలు నిర్వహించాలని సభాపతి అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లో సూచిక బోర్డులను ప్రదర్శింపచేయాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి పోలీస్, రెవెన్యూ అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఎస్సీ , ఎస్టీల భూ సమస్యలపై దృష్టి సారించి పరిష్కార దిశగా పనిచేయాలని సభాపతి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ , డిఎస్సిడిఓ మల్లేశం, డిబీసీడిఓ ఉపేందర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎఫ్ఓ వెంకన్న, డీఎస్ఓ మోహన్ బాబు, కమిటీ సభ్యులు అనంతయ్య, జగదీష్, దస్తప్ప, కిరణ్ రోనాల్డ్, సురెందర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా పోషక ఆహార మాసోత్సవాలు



**అక్షరవిజేత, తరిగొప్పుల :** తరిగొప్పుల మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ రంగమ్మ ఆధ్వర్యంలో పోషక ఆహార మాసోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ నాగేశ్వర చారి,ఐసిడిఎస్ ఎసిడిపివో సత్యవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగేశ్వర చారి మాట్లాడుతూ గర్భిణీలు పోషక ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆహారం ప్రాముఖ్యత గురించి అంగన్వాడి సెక్టార్ పరిధిలోని తల్లులకు క్షుణ్ణంగా వివరించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. అలాగే ఆహారం తీసుకునేటప్పుడు ఆహారంలో ప్రోటీన్స్. మినరల్స్. విటమిన్స్ కలిగిన ఆహారం తీసుకోవాలని తల్లులకు వివరించాలని తెలిపారు. చిన్నపిల్లల తల్లులకు గర్భవతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఐసిడిఎస్ ఎసిడిపివో సత్యవతి మాట్లాడుతూ అంగన్ వాడి సెంటర్ లో ఇచ్చే సంపూర్ణ ఆహారం తీసుకుంటూ ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్ వైజర్ రంగమ్మ మాట్లాడుతూ గర్భం దాల్చినప్పట్టి నుండి తీసుకోవాల్సిన అరోగ్య జాగ్రత్తలు మరియు వాడాల్సిన మందుల పై అవగాహన కల్పించారు. అనంతరం ఏఎన్ఎం వసంత మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే అరోగ్య ఉప కేంద్రంలో నమోదు చేసుకొని అరోగ్య ఉప కేంద్రంలో ఇచ్చే ఐఎఫ్ఏ టాబ్లెట్ లు తప్పకుండా తీసుకోవాలని, పుట్టబోయే పిల్లలు అరోగ్యవంతంగా జన్మించేందుకు ఐఎఫ్ఏ టాబ్లెట్ సహకరిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రంగమ్మ , హెల్త్ సూపర్వైజర్ సుజాత, ఏంఎల్ఏచ్ పీ డాక్టర్ లు ,ఏఎన్ఎంలు , ఆంగన్ వాడి టీచర్లు, ఆశ సిబ్బంది, గర్భిణీలు , బాలింతలు పాల్గోన్నారు.

# ఇథనాల్ పరిశ్రమ వలన రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాస్త్రీయంగా అధ్యయనం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఇథనాల్ పరిశ్రమపై అధికారులు, పరిశ్రమ ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇథనాల్ పరిశ్రమ వలన రైతులకు, పర్యావరణానికి సమస్యలు తలెత్తకుండా శాస్త్రీయంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. కాలుష్య నియంత్రణ మండలితో సహా సంబంధిత శాఖల నియమాలను పరిశ్రమ యాజమాన్యం కచ్చితంగా పాటించాలన్నారు. పరిశ్రమ వలన రైతులు, ప్రజలకు ఎటువంటి నష్టాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశ్రమ నిర్వహణను వివరించారు. పరిశ్రమ స్థాపనకు అయ్యే మొత్తం ఖర్చులో 25 శాతం సున్నా శాతం ఉద్గారాలకు సంబంధించిన అధునాతన సాంకేతికతపై ఖర్చు చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు. ఇథనాల్ పరిశ్రమపై రైతులు, ప్రజలు ఎటువంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే గ్రామస్తులు, రైతులతో మరోసారి సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, భూగర్భ జలశాఖ అధికారి శ్రీనివాస బాబు, డీఎంహెచ్వో రాజేందర్, ఆర్ %డ%బి ఈఈ అశోక్, పరిశ్రమల శాఖ మేనేజర్ నరసింహా రెడ్డి, తహసిల్దార్ స్వాతి, ఎంపీడీవో అరుణారాణి, అధికారులు, పరిశ్రమ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం వరి ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సంబంధిత అధికారులు, మిల్లర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ నుంచే ధాన్యం పై 500 రూపాయల బోనస్ ను వర్తింపజేయాలన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు ఎయిర్పోర్ట్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వరి కొనుగోలు పై ప్రణాళికలను సిద్ధం చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడినన్ని తూకపు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనింగ్ యంత్రాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. తూకపు యంత్రాలకు తప్పనిసరిగా స్టాంపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు సంబంధించి ఫిర్యాదులకై కంట్రోల్ రూమ్ లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వరి ధాన్యం తరలింపులో ఎటువంటి అవకతకాలు జరగకుండా రవాణా శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లర్లు తమ తమ రైస్ మిల్లులలో సరిపడినంత ధాన్యానికి సంబంధించిన నిల్వ ప్రదేశాన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ప్రభుత్వ నియమాలు పాటించని రైసు మిల్లులకు ధాన్యాన్ని కేటాయించవద్దని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి కేంద్రంలో టెంటు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు వంటి సదుపాయాలను కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ మేనేజర్ నరసింహా రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు (అనుబంధం) ఆధ్వర్యంలో ఈ సందర్భంగా జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతు,
అల్లంపూర్ నియోజకవర్గం శాంతినగర్ మండలంలోని గ్రామపంచాయతీ లో దాదాపుగా 8 నెలల జీతాలు ఇవ్వాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ కు నెలల తరబడి పెండింగ్లో ఉన్న జీతాలు రాకుంటే ఏమి తిని బతకాలి ఎలా పని చేయాలి, జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధులు నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలి లిమల్టీపర్పస్ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలి రెండు నెలల నుండి 8 నెలల వరకు పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని లేని ఎడల రానున్న వర్షాకాలం సీజన్లో గ్రామపంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరిస్తున్నాము మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము పెరిగిన ధరలకు అనుకూలంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
కార్మికుల పట్ల అగౌరపరిచే విధంగా మాట్లాడడం, కార్మికులను భయభ్రాంతులకు గురి చేయడం ఇది సరైన విధానం కాదని అన్నారు, గ్రామపంచాయతీ కార్మికుల కాళ్లు కడిగి నెత్తిన చల్లుకున్న ప్రధానమంత్రి గౌరవించి శాలువాకప్పిన,పవిత్ర భారతదేశంలో పారిశుద్ధ కార్మికుల అంటే చిరాకుపడే అధికారులు ఉన్నారంటే సిగ్గుపడాల్సి వస్తుంది, ఇలాంటి తీరు



మార్చుకోకపోతే అధికారులకు వ్యతిరేకంగా పోరాటం చేయవలసి వస్తుందని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్గా హెచ్చరిస్తున్నాం ఇకనైనా తమా తీరు మార్చుకొని కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా కార్మికులను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని మండల అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలి కానీ మురికి పని చేసుకునే కార్మికుల పట్ల చిన్న చూపు చూడడం ఇది సరైన విధానం కాదని భావిస్తున్నాం, ఇకనైనా తీరు మార్చుకొని కార్మికుల పట్ల సోదర భావనతో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో పచ్చర్ల తిమ్మప్ప శ్రీనివాసులు మద్దిలేటి మారెప్ప దేవన్న శంకర్ ప్రభుదాస్,గ్రామపంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన సూర్యాపేట డీస్పీ రవి.**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** పేదప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సూర్యాపేట డీస్పీ రవి అన్నారు. శనివారం సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని దూరజ్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో హైదరాబాద్ కి చెందిన శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో బచ్పన్ ప్రయాస్ వారి సహకారంతో ఉచితం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీస్పీ జి రవి ముఖ్య అతిధిగా హాజరై హెల్త్ క్యాంపును ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామాలలోని ప్రజలు సరైన వైద్యం అందక చాలా ఇబ్బందులు పడుతుంటారని వారి అవసరాలను గుర్తించి ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల శ్రీనిధి కళాశాల విద్యార్థులను అభినందించారు. మున్ముందు ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి మన్ననలు పొందాలని సూచించారు. ఈ క్యాంపులో ఖమ్మం పట్టణానికి చెందిన ఆర్కా హాస్పిటల్ వైద్య సిబ్బంది సుమారు 400 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులని వరల్డ్ వైడ్ ఏడ్జ్ కన్సల్టెన్సీ సహకారంతో ఉచితంగా పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ భాష మాట్లాడుతూ.. దూరజ్ పల్లిలో ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల



విద్యార్థులు మాట్లాడుతూ... శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని, ఆదివారం పాఠశాల విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, వ్యాసరచన పోటీలు, వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన అంశాలపై అవగాహన కల్పిస్తూ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోపాటు ఆసిఫ్, తాజ్, దురాజ్ పల్లి యువకులు, శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్స్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** కోరుట్ల మున్సిపల్ విలీన గ్రామమైన యకిన్ పూర్ లో శనివారం మహాలక్ష్మి పథకానికి సంబంధించిన 500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ప్రొసిడింగ్ లను గ్రామ మాజీ సర్పంచ్ ఉరుమడ్ల వెంకటి కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఎవరికైనా గ్యాస్ సిలిండర్ సబ్సిడీ అమౌంట్ రానట్లయితే మీకు ఇచ్చిన పత్రాలలో ఉన్న అధికారి ఫోన్ కు సమాచారం అందించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో నెరవేరుతాయని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఉరుమడ్ల వెంకటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మ్యాదరి లక్ష్మణ్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మేడిపల్లి రాఘవరెడ్డి,



కాశిరెడ్డి జగన్ రెడ్డి, కాశిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం రమేష్, మగ్గిడి గణేష్, ఎర్ర రమేష్, విక్రమ్ తదితరులున్నారు,

# పోషణ మాసం అన్నప్రసన్న కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీలో అంగన్వాడీ సెంటర్లో గర్భిణీలు బాలింతలు పౌష్టికహారం తీసుకోవాలి

**– సి డి పి ఓ సుబ్బలక్ష్మి**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** గర్భిణీలు బాలింతలు వారి పిల్లలు ఎదుగుదల కోసం పౌష్టికమైన ఆహారం అందించుకోవాలని 8 వార్డు కౌన్సిలర్ శోభా లక్ష్మి అన్నారు సూర్యాపేట పట్టణంలో 8 వార్డు వార్డులో అంగన్వాడి గర్భిణీ బాలింతల పౌష్టిక మాస సమావేశంలో శనివారం సి డి పి ఓ సుబ్బలక్ష్మి పాల్గొని గర్భిణీలు బాలింతలు వారి పిల్లల ఎదుగుదల బాగుండాలంటే పౌష్టిక మైన ఆహార అందించాలి పాల పాలు ఉత్పత్తుల పదార్థాలు తీసుకోవాలని పించారు అదేవిధంగా గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందజేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గోనె నాగమణి అంగన్వాడి టీచర్ వసంత హెల్పర్ లక్ష్మి బీసీ ఝాన్సీ శోభా లక్ష్మి 8 వ వార్డు కౌన్సిలర్ గర్భిణీలు బాలింతల వాళ్ల పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వైయస్ఆర్సీపీ సర్పంచ్ రుద్రేశ్

**-మలపనగుడి సర్పంచ్ రుద్రేశ్**



**అక్షర విజేత డి హిరేహాల్** శనివారం తెలుగుదేశం పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు అనంతరం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు పూలమాలలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి ఎంపిటిసి మొండి మల్లికార్జున మల్పన గుడి టిడిపి కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు అనంతరం సర్పంచ్ రుద్రేశ్ మాట్లాడుతూ మల్పనగుడి పంచాయతీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు సహాయ సహకారాలతో మల్పన గుడి పంచాయతీ ప్రజల సహకారంతో పంచాయితీ అభివృద్ధి కొరకై గ్రామ తెలుగుదేశం నాయకులు కలుపుకొని తనవంతుగా గ్రామ అభివృద్ధి కొరకై కృషి చేస్తానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మల్పనగుడి తెలుగుదేశం నాయకులు దుర్గన్న తిమ్మప్ప ఉమేష్ హనుమయ్య వెంకటేశులు గౌవిసిద్ధ డ్రైవర్ తిమ్మప్ప కృష్ణమూర్తి బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**అక్షర విజేత షాబాద్:** షాబాద్ తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ శశాంక్. శనివారం సందర్శించారు అనంతరం భూ సమస్యల ధరణి రిజిస్ట్రేషన్ లను తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులను పెండింగ్లో లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు నరెడ్లగూడ పెద్దవేడు గ్రామాలకు సంబంధించిన సర్వే నెంబర్లు కొంత సమస్య ఉందని తాసిల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పూర్తి వివరాలు తయారు చేసి ప్రపోజల్ పంపాలని చెప్పారు మిషన్ భగీరథ నీటి సరఫరాల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు జిపి లో ఇలా ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు సిజేనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని సూచించారు పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలన్నారు రెండు ప్రభుత్వ దావకానాలు ఉన్నాయని వాటిని ఈ మధ్యకాలంలోనే అమెజాన్ సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందని అధికారు లు కలెక్టర్ వివరించారు ఆయన వెంట చేవెళ్ల ఆర్డీవో సాయిరాం తాసిల్దార్ ఎండి అన్వర్ ఎంపీడీవో అపర్ణ డిప్యూటీ తాసిల్దార్ మధు సిబ్బంది ఉన్నారు

## చిలుముల శేష సాయి రెడ్డి జన్మదినం సందర్భంగా స్కూల్ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ!

**-మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో!!**





**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి గ్రామంలోబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు ,ప్రతినిత్యం ప్రజల గురించి ఆలోచించే ప్రజా నాయకుడు చిలుముల శేష సాయి రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకుఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు స్కూల్ బ్యాగులు పెన్ను పెన్సిళ్లు కం బాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు, పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడినవీన్ గుప్త, బండారి గంగాధర్, ఎండి షేక్ అలీ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వేలమూరి హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ



**అక్షర విజేత ,మహదేవపూర్:** మహాదేవపూర్ మండలం కేంద్రంలో వేలమూరి హెల్పింగ్ సొసైటీ ఫౌండేషన్ ద్వారా జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్న గ్రామాలలో మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబటిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాసేవకులు గుడాల అరుణ శ్రీనివాస్ హై స్కూల్ హెచ్ఎం భజన నాయక్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చల్ల మెండయ్య. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



**అక్షరవిజేత, గాంధారి:** గాంధారి మండల కేంద్రంలో కమ్మరి గల్లీలో కుమ్మరి రంజిత్ అనే వ్యక్తి తన కుటుంబంతో సహా ఇంటికి తాళం వేసి గురు వారం సాయంత్రం వేములవాడ దర్శనానికి వెళ్లి తిరిగి నిన్న సాయంత్రం 08.00 గంటల సమయానికి వచ్చేసరికి ఇంటి తలుపు తాళం పగలగొట్టి ఇంట్లో వాళ్ళ బీరువ పగలగొట్టి బీరువాలో గల , బంగారు వంకు, బంగారు గుండ్లు, బంగారు నక్లెస్, దాదాపు మొత్తం 7 తులాలు మరియు నగదు పోయినది. కుమ్మరి రంజిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం పిలిపించే ఆధారాలు సేకరించనైనది. సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ గారు నేరస్థలాన్ని పరిశీలించడమైనది. ఎవరైనా ఇంటికి తాళాలు వేసి వెళ్లినచో గాంధారి పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. అలాగే గల్లీలకు కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చినచో త్వరగా సమాచారం ఇవ్వగలరు

## శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ విద్యార్థులచే అనాథ శరణాలయంలో దుప్పట్లు, నిత్యవసరాల పంపిణీ



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** ఉండ్రుకొండ సమీపంలోని శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ అంతర్జాతీయ పాఠశాల విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చార్లెట్ అనాథ శరణాలయం లో ఉన్న అనాథ పిల్లలకు దుప్పట్లు మరియు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. శ్రీనివాస్ ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థుల సేవా కార్యక్రమాన్ని కొనియాడారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడం గురుకుల్ యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటని చెప్పారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో వారికి ఉన్న బాధ్యతను గుర్తించేందుకు దోహదపడతాయని వివరించారు.

అంతేకాక, పాఠశాల డైరెక్టర్ హార్దిక్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు నైతిక, సామాజిక విలువలను బోధించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అనాథ శరణాలయంలోని పిల్లలకు కొంత సహాయం అందడం మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో సేవాభావం మరియు పరస్పర సహాయ సహకారాల పట్ల అవగాహన పెంపొందించడంలో ఇది మంచి ఉదాహరణగా నిలిచారు.

## అక్రమ గంజాయి సాగు, వ్యాపారాన్ని నిర్మూలించేందుకు పటిష్ట చర్యలు

**– విశాఖపట్టణం రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి**



**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి :**రాష్ట్ర డిజిపి సిహెచ్. ద్వారక తిరుమలరావు ఆదేశాలతో అక్రమ గంజాయి సాగు మరియు వ్యాపారాన్ని నిర్మూలించడంలో గణనీయమైన విజయాన్ని సాధించిందని విశాఖపట్టణం రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి అన్నారు. గత మూడేళ్లలో విశాఖపట్నం పరిధిలోని పోలీసులు గంజాయి అక్రమ సాగు మరియు వ్యాపారాన్ని ఎదుర్కోవడంలో గణనీయమైన పురోగతిని సాధించారని, బహుముఖ వ్యూహాన్ని ఉపయోగించి పంట మరియు విధ్వంసం, పంపిణీ మరియు రవాణా నెట్ వర్కు కు అంతరాయం, నిందితులు మరియు పెడ్లర్స్ ను విచ్ఛిన్నం చేయడం, వినియోగదారులకు అవగాహ కల్పించడం వంటి సమగ్ర విధానంతో అద్భుతమైన ఫలితాలను సాధించారని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ తెలిపారు. 1,378 కేసులు నమోదయ్యాయి. ఫలితంగా 2,08,475 కిలో గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మరియు అక్రమ వ్యాపారంలో పాల్గొన్న 3890 మంది వ్యక్తులను అరెస్టు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత మూడు సీజన్లలో 10,000 ఎకరాల్లో గంజాయి వంటలు ధ్వంసం చేసారు. 8,585మంది రైతులు ప్రత్యామ్నాయ పంటలు పంపిణీ ద్వారా లబ్ది పొందారు, 9,000 ఎకరాలు, చట్టబద్ధమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించారు. 650 అవగాహన ప్రచారాలు నిర్వహించబడ్డాయి. 35,000 మంది ప్రజలకు చేరువయ్యాయి. గంజాయి దుష్ప్రభావాలను మరియు ప్రత్యామ్నాయ జీవనోపాధి ప్రయోజనాలను హైల్కైట్ చేసింది. మెరుగైన భద్రతా చర్యలు: 14 వ్యూహాత్మకంగా చెక్ పోస్టు ఏర్పాటు చేయబడ్డాయి, సిబ్బంది, సీసీ కెమెరాలు మరియు డైనమిక్ వెహికల్ చేకింగ్ సిస్టమ్ ఉన్నాయి. 34 హాట్ స్పాట్స్ ప్రత్యేక బీట్స్ మోహరించారు. అధునాతన సాంకేతికతను మరియు నేర కార్యకలాపాలను అరికట్టడానికి స్నిఫర్ డాగ్స్ ఉపయోగించారు. జిల్లా యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ సెల్స్ హాట్ స్పాట్ లలో చురుకుగా గస్తీ తిరుగుతున్నాయి మరియు పరారీలో ఉన్న నేరస్థులను లక్ష్యంగా చేసుకుంటాయి. పదే పదే నేరం చేసేవారిపై కఠిన చర్యలు చేపట్టారు. 148 మంది గంజాయి స్మగ్లర్లపై ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) చట్టం ప్రయోగించారు. 3,89,322 కిలోల గంజాయిని డ్రగ్ డిస్పోజల్ కమిటీలు పారవేసాయి. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు 27 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాల గురించి యువతకు అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలలో భాగంగా విజయనగరం జిల్లా భోగాపురంలోని మిరాకిల్ ఇంజనీరింగు కళాశాలలో "సంకల్పం" కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా ప్రతి కళాశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కూడిన డ్రగ్ వ్యతిరేక కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. డ్రగ్ దుర్వినియోగంపై సమాచారం, ఫిర్యాదులను అనామకంగా స్వీకరించడానికి అన్ని కళాశాలల్లో డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేశారు. కాలేజీలు డ్రగ్స్ అవేర్ ఇన్స్టిట్యూషన్' గా సర్టిఫై చేయబడుతున్నాయి. ఈ ప్రయత్నాలు గంజాయి సాగు మరియు వ్యాపారాన్ని నిర్మూలించడం, ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం ఆయా ప్రాంతంలో స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో విశాఖపట్నం రేంజ్ పోలీసుల అచంచలమైన నిబద్ధతను ప్రదర్శిస్తున్నాయి.

## బీసీల ఆత్మగౌరవానికి "బాపూజీ" ప్రతీక

**– మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**అక్షర విజేత, మానకొండూరు:** వెనుకబడిన తరగతులు, తాడిత పీడితవర్గాల ఆత్మగౌరవానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రతీక అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్థంతి సందర్భంగా శనివారం ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. బడుగు, బలహీనవర్గాల ఉద్ధరణకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసి కృషి మరువలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశల్లో సాగించిన పోరాటాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక భూమిక పోషించారని ఆయన పేర్కొన్నారు. దళిత బహుజన, తెలంగాణ అస్థిత్వ ఉద్యమాలకు ఊపిరి పోసింది కూడా ఆయనేనని, ఆయనొక ఉద్యమ కెరటమని ఎమ్మెల్యే కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు పాటుపడాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనకు, బడుగుల అభ్యున్నతికి చేసిన కృషిని, ఆయన త్యాగాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తోందన్నారు. ఇటీవల హైండ్లూమ్ టెక్నాలజీ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా ఈ నెల 27న జరుగనున్న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు సీఎస్ శాంతికుమారి కి ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

## భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్షం రోగి కు తప్పని తిప్పలు.

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** బైంసా ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది. కాలు విరిగి ఆసుపత్రికి వచ్చిన ఓ పేషెంట్ ను స్ట్రచర్ పై తీసుకెళ్లేందుకుసిబ్బంది నిరాకరించారని శనివారం బాధితుడు తెలిపాడు. దీంతో గత్యంతరం లేక రోగి బంధువు అతన్ని స్ట్రచర్ పై కూర్చోబెట్టి ఆస్పత్రిలోనికి తీసుకెళ్లాడు. రోగుల బాగోగులు చూడాల్సిన సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపట్ల పలువురు విమర్శలు చేస్తున్నారు.



# యువత స్వశక్తితో ఎదగాలి




అక్షయ విజేత సూర్యాపేట ప్రతినిధి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు యువత స్వశక్తితో ఎదగాలని అశ్రార్ కబుస అరేబియన్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ముక్తి అస్రాత్ నోమనిలి ( బి ఏ.బీఈడ్ ) అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 65 ఏర్పాటు చేసిన మండి ఈటింగ్ పోటీని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాలే కావాలని చూస్తూ ఉండకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారంగంలో యువత రాణించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో స్వచ్ఛమైన ఆహార పదార్థాలను వినియోగిస్తూ ఈ మండి లో వివిధ రకాల వంటకాలనుప్రజలకు అందుబాటులో పెట్టడం జరిగిందన్నారు. 500 రూపాయలను పోటీలు సందర్భంగా చెల్లించి తక్కువ సమయంలో బిర్యాని తిన్నట్లయితే 5000 రూపాయల నగదు గెలుచుకునేలా మండి ఈటింగ్ పోటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మరెక్కడా లేనివిధంగా వినూత్న కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు. అరబ్ దేశాల్లో ఉన్న విధంగా మండి ఏర్పాటు చేసి అక్కడి రుచులను అంతే క్వాలిటీతో ఈ అశ్రార్ అరిబియన్ మండి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పోటీలో పదిమంది పోటీ పడగా కోదాడ పట్టణానికి చెందిన గాదరి మధు విజేతగా నిలిచారు ఈ సందర్భంగా మధును సన్మానించి 5000 రూపాయల నగదు బహుమతి అందజేశారు.కార్యక్రమంలో మేనేజర్ అబ్దుల్ సమీ, ఫక్రుద్దీన్ సాజిద్ ఖాన్, అఖ్తర్, ఫయాజ్, సహిల్, ఫసి, పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి 8 లక్షలు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే దొంతి



అక్షర విజేత నర్సంపేట/ చెన్నారావుపేట మండలం 16 చింతల తండాకు చెందిన బానోత్ దీపిక, మదన్,లకు అండగా 8 లక్షల చెక్కును అందజేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి భవిష్యత్తులో వారి చదువులకు సంబంధించి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి కిరణ్ కుమార్, మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మంత్రివర్యులు, న్యాయవాది, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి చలమల్ల నర్సింహ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం, పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల గోపాలకృష్ణ లు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు ప్రత్యేకతలు తెలంగాణ రాష్ట్ర తొలి దేశం మలి దశ ఉద్యమంలో తమ చివరి రక్తబొట్టు వరకు పోరాటం చేసిన మహా గొప్ప నాయకుడని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై హక్కులకై నిరంతరం పోరాటాలు చేసి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో తన 95వ ఏట చలికాలం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్షలు చేయడం జరిగింది. అంతేకాదు తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మొట్టమొదటి నాయకుడని మలి దశ ఉద్యమంలో తన సొంత ఇంటిని టిఆర్ఎస్ పార్టీకి ఉచితంగా శాశ్వతంగా ఇవ్వడం జరిగింది తొలి దశ ఉద్యమంలో అరెస్టు అయిన నాయకులకు కార్యకర్తలకు కోర్టులో ఉచితంగా వాదించి వారికి బెల్ ఇప్పించి చేలో నుండి విడిపించిన మహా నిస్వార్థ నాయకుడని కొనియాడారు. వారి జీవిత చరిత్రను భావితరాలకు తెలియడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలు గా చేర్చాలని డిమాండ్ చేశారు వారి ఆశయ సాధన కొరకు సామాజిక తెలంగాణ సాధించుటకు అందరము కృషి చేయాలని అదేవిధంగా నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారి ఆశయ సాధన నెరవేర్చినాడే వారికి ఘనమైన నివాళులు అర్పించిన వారం అవుతామని అన్నారు. సూర్యాపేటలో వారి విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పెండం కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్ పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి యలగందుల సుదర్శన్, యూత్ జిల్లా అధ్యక్షులు మిట్ట కోల యుగంధర్ పున్న వెంకన్న, బల్నే క్రాంతి, బీసీ నాయకులు తన్నీరు వాసుదేవ్, రాచకొండ ధనలక్ష్మి, రాపోలు ఉపేందర్, యలగందుల వెంకటేశ్వర్లు, పాపని యాదగిరి, చంద్రమౌళి, కొంగరి ఉపేందర్, కేతం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలను అందరూ ఉపయోగించుకోవాలి

**-జిల్లా కేంద్రం లో గల స్థానిక 27 వ వార్డ్ లో మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి ఆదేశాల మేరకు వార్డ్ కౌన్సిలర్ చిరివెళ్ల లక్ష్మి కాంతమ్మ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం లో అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ఈ సందర్భం గా వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం లో గల అన్ని వసతులను ప్రజలు వినియోగించు కోవాలిఅని కోరారు,అంగన్వాడి విద్యార్థి జన్మదిన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ లు శారద, సునీత అంగన్వాడి ఆయాలు నాగమణి రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# 44వ వార్డు ప్రజలకు వంట గ్యాస్ సబ్సిడీ పత్రాల పంపిణి

**-ఆరు గ్యారంటీ ల అమలు లో భాగంగా .500 కే సిలిండర్**

**-ప్రజా ప్రభుత్వం రాకతో పదేండ్ల నిరంకుశ పాలనకు చరమగీతం.**

**-కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి స్థానిక 44వ వార్డులోని రేషన్ దుకాణం వద్ద సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జి, మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను స్థానిక కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ అందచేశారు, ఈరోజు సందర్బంగా వారు మాట్లాడుచూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ప్రకటించిన ఆరు గ్యారంటీ ల అమలులో భాగంగా ప్రజా ప్రభుత్వం 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు తమకు కేటాయించిన రేషన్ దుకాణాల వద్ద పత్రాలు పొందవచ్చని తెలిపారు..ఇట్టి కార్యక్రమం లో వార్డు ఆఫీసర్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఇస్రర్ అహ్మద్, మన్సూర్ అహ్మద్,గాలి కృష్ణ,అక్కినేపల్లి సత్యనారాయణ, కందిబండ కోటేశ్వరరావు,మిట్టపల్లి రామకృష్ణ,రపి లు పద్మ, అంగన్వాడీ టీచర్ శ్యామల మరియు వార్డు మహిళలు పాల్గొన్నారు.....

# వెంకటాపురం మండలంలో భారీ వర్షం

**పలు ప్రాంతాలు జలమయం**



అక్షర విజేత వెంకటాపురం: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శనివారం సాయంత్రం సమయంలో అతి వేగంగా వీచినా గాలులతో పాటు నలు దిక్కులు పిక్క ట్టిలే విధంగా ప్రళయ గర్జనలతో భారీ వర్షం పడింది. భారీ వర్షం కార ణంగా పల్లపు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి అడవి ప్రాంతం కావడంతో పిడుగులు పడ్డట్లు సమాచారం గత కొద్ది రోజులుగా బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా వాతావరణ శాఖ భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది దీంతో ఖరీఫ్ వరి పొలాలకు కురుస్తున్న వర్షాలు ఎంతో ప్రయోజన కరంగా ఉంటాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అంతేకాక ప్రధాన వాణిజ్య మిర్చి పంట వేసేందుకు రైతుల గోదావరి లంక భూములలో దుక్కులు చేసి మిర్చి మొక్కలు నాటే ప్రయత్నంలో ఉండగా భారీ వర్షం కారణంగా దుక్కులు వర్షపు నీటిని తాగి భూములలో తేమ శాతం పెరిగేందుకు ఉపయోగపరంగా ఉంటుందని రైతులు వాపోతున్నారు. భారీ వర్షం కారణంగా తరసు విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నది.

# హాని కలిగిస్తున్న కోనోకార్పస్ చెట్లను తొలగించాలి



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో ప్రజలకు హాని కలిగిస్తున్న కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కోరుతూ యూఎఫ్ఆర్ టీఐ నియోజకవర్గ కో కన్వీనర్ బి.సాగర్ వర్మ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా సాగర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారి డివైడర్లపై కోనోకార్పస్ చెట్లు ఉండటం వలన ప్రజలకు హాని కలుగుతుందని, ఈ చెట్లు వాతావరణాన్ని కలుషితం చేయడమే కాకుండా, వాతావరణ మార్పులకు కారణం అవుతున్నాయన్నారు. పలు దేశాలలో ఈ చెట్లను నిషేధించినట్లు సమాచారం ఉందన్నారు. వాటిని తొలగించి వాటి స్థానంలో ఆక్సిజన్ అందించే వాతావరణ సహిత మొక్కలు నాటవలసిందిగా కమిషనర్ ను కోరారు.కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కోట నరేష్, కమిటీ సభ్యుడు పి. కనకరాజు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 విద్యార్థులు



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట మున్సిపాలిటీ వారి సహకారంతో ఈరోజు పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ లో సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సై కుశలవ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ సానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్, సతీష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు భావనజ్యోతి, శిరీష, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మెరుగైన లాభాల వాటా కార్మికులకు చెల్లిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమే.



అక్షర విజేత మందమర్రి సింగరేణి ఆర్థిక సంవత్సరానికి 33% లాభాలవాట చెల్లించి కార్మికులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుస్తున్న నటువంటి ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వమేనని ఐఎన్టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కాన్పెల్లిసమ్మయ్య ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య రామ్ శెట్టి నరేందర్లు తెలిపారు. శనివారం స్థానిక ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో . మాట్లాడుతూ 796 కోట్లు కార్మికులకు లాభాల వాటా కింద చెల్లించడం జరుగుతుందని. చెప్పారు .దీని ద్వారా ప్రతి కార్మికులకి రెండు లక్షల నుండి 4 లక్షలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎలాంటి టాక్స్ లు లేకుండా వాటా చెల్లిస్తున్నారని చెప్పారు. దీనిని జీర్ణించుకోలేని టీబీజీకేఎస్ తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నికర లాభాలు 4000 కోట్లు పైగా వచ్చాయని దీనిలో 2000 కోట్లు సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా కార్మిక సంక్షేమం సమస్త ప్రగతికి పాటుపడుతుందని పేర్కొన్నారు. గత రెండున్నర దశాబ్దాలకు సమస్త నష్టాల ఊబిలోకి లోకి వెళ్లినప్పుడు కాపాడింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. ఉపాధికి అవకాశాల పెంపు దలేలక్ష్యంగా తమ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి కి పూర్వ వైభవం కోసం తమ యూనియన్ సెక్రటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ నివేదికలు తయారు చేశారని వాటి ప్రభుత్వానికి సమర్పించనున్నారు అని చెప్పారు. ఆయన నేతృత్వంలో యూనియన్ నాయకులు కార్యకర్తలు కార్మిక సమస్యల సాధన హక్కుల కోసం రాజీలేని పోరాటాల్లో ముందు ఉంటారని చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో వాటా చెల్లిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు ఇతర మంత్రులకు ఎమ్మెల్యేలకు . కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పుల్లూరి లక్ష్మణ్,మిట్ట సూర్యనారాయణ, పానుగంటి వెంకటస్వామి, ధారా బిక్షపతి,రంజిత్ గౌడ్,రాపర్తి శ్రీనివాస్,పిట్టల శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు జన్మదిన సందర్భంగా అన్నదానం



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. మంచిర్యాల నియోజకవర్గ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పుట్టినరోజు సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు మొహ్మద్ గౌస్, సేవా సమితి గౌరవ సలహాదారు మురుకూరి బాలాజీ ల సహకారంతో అన్నదానం నిర్వహించినట్లు సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ తెలిపారు. యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ పురుగు నివారణకై లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలి



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామంలోని రైతులకు వ్యవసాయ కళాశాల జగిత్యాల విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో పత్తి పంటలో గులాబీ రంగు పురుగు,లద్దెపురుగు ఉదృతి నివారణకై లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలని సూచించడం జరిగింది. ఆడపురుగు వాసనతో కూడిన లూర్స్ అమర్చినట్లైతే మగ పురుగు ఆకర్షించబడి బుట్టలో పడుతుందని తెలిపారు. దాని వలన పంటకు నష్టం కలిగించే పురుగుల ఉదృతిని తగ్గించుకోవచ్చని అన్నారు. ఎకరానికి 6 వరకు ఆకర్షణ బుట్టలు అమర్చుకోవాలని విద్యార్థులు రైతులకు సూచించారు

# టౌన్ లెవల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు, ప్రియదర్శిని సంఘం సభ్యురాల్ల పై చర్యలు తీసుకోవాలి

**-ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి**

**-మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆర్పీల నిరసన**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు వెన్న కవిత, ప్రియదర్శని సంఘ సభ్యురాలు భాగ్యమ్మలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రిసోర్స్ పర్సన్ జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద శనివారం రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీసుకున్న పొదుపు సంఘం డబ్బుల నిమిత్తం రికవరికి వెళ్తే పదేళ్లుగా లెక్కలు చూపించకుండా లేనిపోని నిందలు మోపి తమను తొలగించాలని జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి మారాల్సి ఉండగా ఒక్కరే పది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని వాపోయారు. అరకోర వేతనాలతో కుటుంబం గడవని పరిస్థితి నెలకొందని అలాంటి మాపై నిందలు మోపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని తక్షణమే ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.తమపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తమ సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ల అన్నపూర్ణకు దరఖాస్తు అందజేశామని గుర్తు చేశారు. వారిపై చర్యలు తీసుకొని పక్షంలో సోమవారం కలెక్టరేట్ నుముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆర్పీలు కోతి పద్మ, కోల మంగ, బీబీ, మంత్రాల పద్మ, గోన విజయమ్మ, కప్పల పద్మ, నూర్జహాన్, రెహనా, లక్ష్మీ ప్రియ, రజినీ, నాగమణి, రాణి, నాగమణి, కట్ట రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

# రహదారిపై పెద్ద గుంత.. ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి మండలం నుండి తాండూర్ వైపు వెళ్లే జాతీయ రహదారి మార్గంలో ఉన్నటువంటి బోయపల్లి బోర్డు అదేవిధంగా బెల్లంపల్లి మండలంలోని అంకుశం, లింగదరిగుడా గ్రామాలు తాండూర్ మండలంలోని చౌటపల్లి, పోచంపల్లి, దుబ్బగూడా గ్రామాలకు వెళ్లే మార్గంలో జాతీయ రహదారి అధికారులు అప్రోచ్ రోడ్డు వేయకపోవడం వల్ల ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలు రహదారిపై ఏర్పడిన పెద్ద గుంత వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మండల సిపిఐ కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ గుంత వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు వదిలేయడం తప్ప చర్యలు తీసుకున్నది లేదన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్ల శుక్రవారం అంకుశం గ్రామం నుండి తాండూరు కి వెళ్లి రోజువారీగా సైకిల్ రిపేరు బైకులు రిపేరు చేస్తూ జీవనం గడిపిస్తున్న లింగధరగూడ నివాసి ముంజం నిమాజీ అనే వికలాంగుడు తన ట్రై సైకిల్ తో గుంతలో బోల్తా పడడంతో గాయాలపాలు అయ్యాడు. గతంలో అనేకమందికి ఇదే చోట ప్రమాదాలు జరిగినట్లు తెలిపారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి గుంతను పూడ్చి అప్రోచ్ రోడ్ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కు నూతన మార్గదర్శకాలు విడుదల చేయాలి

**-రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి ఎకరంలోపు ఉన్న భూములకు నాల కన్వర్షన్ మీదనే రిజిస్ట్రేషన్లు చేసేలా ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీర స్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎకరం లోపు ఉన్న భూములను నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేస్తే ఎంతోమందికి ఉపయోగముంటుందని చెప్పారు. ధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ యాప్ ను తీసేశారు. అలా తీయడం వల్ల సర్టిపై కాపీలు ఆన్లైన్లో రావట్లేదు. అవి బ్యాంకు లోన్ గాని వ్యక్తిగత పనులకు గాని అవసరం ఉంటది. ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. పది వేలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి ఆయన అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కులు ఐటీ అబ్ రంగాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. మున్సిపల్ కార్యాలయం ద్వారా గతంలో ఇంటి నెంబర్ ఇచ్చి అధికారులు ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో రిజిస్ట్రేషన్లు కాక యజమానులు ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మౌలిక వస్తువులు లేక నిత్యం కార్యాలయం పనుల మీద వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. జిల్లా కేంద్రంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం కోసం కృష్ణానగర్లో గతంలోనే 8 గుంటల స్థలాన్ని గుర్తించారని ,భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అన్ని మౌలిక వస్తువులు కల్పించి నిర్మాణం చేపట్టాలని అన్నారు. కార్యాలయాల్లో సిబ్బంది ని పెంచి ప్రజలకు మరింత చేరువగా పరిపాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ ఉపాధ్యక్షుడు పట్టణ గౌరవ సలదారుడు మండాది గోపాల్ రెడ్డి బానోతు జానీ నాయక్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులను ఆకర్షిస్తున్న వాస్తాపూర్ జలపాతం



అక్షర విజేత మామడ: దట్టమైన అటవీ ప్రాంతం, చుట్టూ కొండలు అడుగడుగునా ప్రకృతి శోభతో అలరారే ఎత్తయిన గుట్టల మధ్య ప్రయాణం చేస్తూ అడవి లోని గిరిజన వాస్తాపూర్ గ్రామం దాటి కొంచెం ముందు కి వెళితే ప్రకృతి సహజంగా ఏర్పడిన గుట్టల పై నుండి ఎగిసి పడి పల్లపు ప్రదేశానికి జాలువారి ప్రవహించే జలపాతం అందాలు పర్యాటకులను,ప్రకృతి ప్రేమికులను విశేషం గా ఆకట్టుకుంటున్నాయి. వర్షాలు విస్తారంగా పడినపుడు జూలై మాసం నుండి అక్టోబర్ మాసాంతం వరకు లోయలోకి ప్రవహించే జలపాతం సందర్శకులకు వీనులవిందు.గత మూడునాలుగేళ్ల క్రితం వరకు వాస్తాపూర్ బయటి ప్రపంచానికి పరిచయం లేని కు గ్రామం. ఆర్ అండ్ బి వారు రోడ్డు వేయడం వలన ఈ జలపాతం వెలుగు లోనికి వచ్చింది.క్రమక్రమంగా గా పర్యాటకుల తాకిడి పెరిగింది.మొదట్లో ఔత్సాహికులైన యువకులు మాత్రమే ఈ ప్రదేశానికి వచ్చేవారు ఇపుడైతే వారాంతం లో సెలవు దినాలలో కుటుంబం, పిల్లల తో సహా వచ్చి జలపాతం సవ్వడులను,అందాలను ఆస్వాదిస్తున్నారు. ఆదివారం రోజున పర్యాటకుల తాకిడి విశేషంగా వుంటుంది.ఈ జలపాతం నిర్మల్ జిల్లా కేంద్రం నుండి జాతీయ రహదారి వెంట 18.కిమీ.మామడ మండల కేంద్రం నుండి 16 కిమీ.దూరం వుంటుంది.

# హెల్తీ ఫుడ్, జంక్ ఫుడ్ పై అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి** బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో హెల్తీ ఫుడ్, జంక్ ఫుడ్ మీద శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రదర్శననిస్తూ పండ్లు, కూరగాయల వంటి పోషకమైన ఆహార ప్రయోజనాలను వివరించారు. అదేవిధంగా జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను కూడా వివరించడం జరిగింది. ఈ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ప్రాముఖ్యత విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంతో పాటు జ్ఞాపకశక్తి, శారీరక ఎదుగుదలను ప్రభావితం చేస్తుందని పాఠశాల యాజమాన్యం వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ ఎం రాజా రమేష్ మరియు విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలు సవరించాలి

### -ఎస్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్....



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా వర్క్ అడ్జస్ట్మెంట్ చేసినట్లయితే పాఠశాలల్లో నమోదు తగ్గే అవకాశం ఉంటుంది కావున భవిష్యత్తులో పాఠశాలలు మూతపడే పరిస్థితి రాబోయే రోజులలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టే అవకాశం ఉండదనీ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ తెలిపారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కుదింపు నూతన విద్యా విధానం అమలుకు ముందే ఉపాధ్యాయుల కుదింపు పాలసీ అమలు అయినా ఉపాధ్యాయుల సంఖ్య పెంచకపోవచ్చనారు

వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో ప్రాథమిక పాఠశాలల విద్యార్థులలో విద్యాభ్యాసం పూర్తిగా కుంటుపడే అవకాశం ఉన్నదన్నారు 1 నుండి 10 విద్యార్థుల వరకు ఏకోపాధ్యాయుడు పాఠశాలను నడిపించడం సాధ్యం అవుతుందా ఇందులో ఏ శాస్త్రీయత ఉన్నది. ఇలా అయితే విద్యార్థులలో సామర్థ్యాల అభివృద్ధి జరుగుతుందా మరియుమన పాఠశాలల్లో తల్లిదండ్రులు పిల్లలను చేర్పిస్తారా ప్రస్తుత తల్లిదండ్రులు కూలీ పని చేసైనా తమ పిల్లలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని ఆశిస్తున్నారు.

ఇలాంటి తల్లిదండ్రులు మన పాఠశాలలో తమ పిల్లలను చేర్పిస్తారా ?ప్రాథమిక పాఠశాల సజావుగా పనిచేయాలంటే తరగతిని ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. కాబట్టి నిన్న ఇచ్చినటువంటి వర్క్ అడ్జస్ట్మెంట్ లో వెంటనే మార్పులు చేయాలి.ఒకటి నుండి పది వరకు ఇద్దరు ఉపాధ్యాయులను తప్పనిసరిగా ఉంచాలి. 11 నుండి 60 వరకు ఒక హెడ్మాస్టర్ ముగ్గురు ఉపాధ్యాయులను ఉంచాలి. 60 పైన ఉన్నటువంటి ప్రతి పాఠశాలలో PS HM తరగతికి ఒక ఉపాధ్యాయుడిని తప్పనిసరిగా నియామకం చేయాలి.గతంలో ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత పాఠశాలలకు పంపిన ఉపాధ్యాయులను వెంటనే వారి సొంత పాఠశాలలో సర్దుబాటు చేయాలి అని వారు అన్నారు మండలం లో అన్ని ఉన్నత పాఠశాలల్లో అదనంగా గుర్తించినటువంటి ఉపాధ్యాయులను ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత ఇతర ఉన్నత పాఠశాలల్లో సర్దుబాట చేయాలని సందర్భంగా వారు తెలియజేశారు.

# జిల్లా స్థాయి క్రీడోత్సవాలు...

### -ఇందిరాగాంధీ స్టేడియం పీఎన్?ఆర్? స్టేడియంలో క్రీడాపోటీల నిర్వహణ...

### -యువజన, క్రీడల శాఖ అధికారి వై.దామోదర్?రెడ్డి...



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రాధాన్యతనిస్తూ ఈనెల 28వ తేదీన జిల్లా కేంద్రమైన మెదక్? పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియం, పీఎన్?ఆర్? స్టేడియంలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, కీరడల శాఖ అధికారి దామోదర్?రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి యువజనోత్సవాలకు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయి ఈనెల 28న ఉదయం 10 గంటల నుంచి జిల్లా కేంద్రం మెదక్?లోని ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించే క్రీడలకు 15 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని అలాగే సాంస్కృతిక విభాగం పోటీలను ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు వివరించారు.జానపద నృత్యం (బృందం) జానపద నృత్యం (వ్యక్తిగత/సోలో)జానపద గీతాలు (బృందం)జానపద గీతాలు (వ్యక్తిగత / సోలో)అలాగే హస్తకళలు, వస్త్రం, ఆగ్రో ఉత్పత్తులు కథా రచన,పెయింటింగ్, డిక్లమేషన్ ఎల్యుకేషన్ పోటీలను స్థానిక పీఎన్?ఆర్? ఇండోర్? స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ క్రీడలు ఆయా మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందని ప్రథమ స్థానంలో గెలుపొందిన ఒక జట్టును జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందని రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికైన వారు 2025 జనవరి 12వ తేదీ నుంచి 2025 జనవరి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని దామోదర్?రెడ్డి తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనే వారి అర్హతలు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే యువతీ యువకులు మెదక్ జిల్లా నివాసులుఅయి ఉండి వయస్సు పోటీ నిర్వహించు తేదీ నాటికీ 15 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని గత మూడు సంవత్సరాల్లో నిర్వహించబడిన జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొన్న యువతీ, యువకులు లేదా గ్రూపులు ఈ పోటీలలో పాల్గొనేందుకు అనర్హులని ఆయన వివరించారు. క్రీడల్లో అర్హులైన వారు పాల్గొనదల్చినట్లయితే మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు. సామూహిక ప్రదర్శనల ఫోటోలు జానపద నృత్యం (బృందం) వారు ఒక్కో బృందంలో 10 మంది మాత్రమే ఉండాలని ప్రదర్శనలో జానపద నృత్యలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాల్సిందిగా ప్రదర్శనకు 15 నిమిషాల సమయం మాత్రమే ఉంటుందన్నారు.అలాగే జానపద నృత్యం (వ్యక్తిగత/సోలో)లో ఒక్కో బృందంలో 5 మంది మాత్రమే పాల్గొనాలని ప్రదర్శనలో జానపద నృత్యాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాలని ప్రదర్శనకు 15 నిమిషాలు సమయం మాత్రమే ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జానపద గీతాలు (బృందం) ఒక్కో గ్రూపులో 10 మంది మాత్రమే ఉండాలని ప్రదర్శనలో జానపద గేయాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండటంతో పాటు సినిమా పాటలకు అనుమతిలేదని తెలిపారు. జానపద గీతాలు (వ్యక్తిగత/ సోలో) ఒక్కో బృందంలో 5 మంది మాత్రమే ఉండాలని ప్రదర్శనలో జానపద గేయాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాల్సిందిగా సినిమా పాటలు అనుమతించబడవని తెలిపారు. దీంతో పాటు గ్రూపు విభాగాల్లో యువతీ యువకులు పాల్గొనవచ్చని వాయిద్య పరికరాలు పోటిలో పాల్గొనే కళాకారులు వెంట తీసుకురావాల్సిందిగా లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారికి ఉచితంగా మధ్యాహ్న భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్?రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన కళాకారులు యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# లస్కరినాగమణి కనిపించుటలేదు!

### ఆచూకీ తెలిపిన వాళ్లకు తగిన పారితోషకం ఇవ్వబడును!!



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని లస్కరి నర్సింలు భార్య లస్కరి నాగమణి, మూడు రోజుల క్రితం పొలం పనికి పోయి ఇంటికి తిరిగి రాలేదు అని, ఆమెకు ఈమధ్య మతిస్థిమితం సరిగ్గా లేదని అన్నారు. ఆమె కోసం బంధుమిత్రుల వద్ద, మరియు వివిధ దేవాలయాల వద్ద సందర్శించడం జరిగిందని అన్నారు. ఒకవేళ మీ గ్రామంలో లస్కరినాగమణి కనిపించినచో కింది నంబర్లకు ఫోన్ చేయగలరు. 9000261434,8008262613,9177879125, పై నంబర్లకు ఫోన్ చేయగలరు. ఫోన్ చేసిన వ్యక్తులకు తగిన పారితోషకం ఇవ్వబడును అని అన్నారు.

# యువకుడిపై దాడికి పాల్పడిన ఇరువురి అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు




**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీలో వేల్పుల శ్రావణ్ అనే యువకుడిపై తల్వార్ తో దాడి చేసిన రౌడీ షీటర్ రాసభత్తుల గణేష్ అతని స్నేహితుడు గుగ్గస్ శ్రీనివాస్ లను రెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వన్ టౌన్ సిఐ దేవయ్య తెలిపారు. బెల్లంపల్లి వన్ టౌన్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ రామ్ నగర్ కి చెందిన వేల్పుల శ్రావణ్ అతని స్నేహితులు హనుమాన్ బస్తి లో ఉన్న రాసబతుల గణేష్ యొక్క వీదిలో తిరుగుగా మా వాడకి రావొద్దంటూ తాను రౌడీ పీటర్ ను తన మాట వినకపోతే ఏదైనా చేస్తా అంటూ బెదిరించిన విషయంలో వారి రూరి మధ్య గతంలో గొడవలు జరిగాయన్నారు. అట్టి గొడవలని మనసులో పెట్టుకున్న గణేష్ ఈనెల 16వ తేది రాత్రి సమయంలో తన స్నేహితుడైన గుగ్గస్ శ్రీను అలియాస్ రామటెంకి శ్రీనివాస్ అనే వ్యక్తి సహాయంతో వెల్పుల శ్రావణ్ అనే వ్యక్తిని చంపాలనే ఉద్దేశ్యంతో గణేష్ నిమజ్జనం శోభయాత్ర కొనసాగుతున్న సందర్భాన్ని ఆసరాగా తీసుకొని తల్వార్ తో దాడి చేసినట్లు తెలిపారు. ఇట్టి నేరానికి పాల్పడ్డ పై ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు. రౌడీ షీటర్ లు మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అని చట్టాన్ని అతిక్రమించి ఏవైనా నేరాలకి పాల్పడితే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ దేవయ్య హెచ్చరించారు.

# అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమం



**అక్షర విజేత బోనకల్** : మండల పరిధిలోని రావినూతల గ్రామంలోని అంగన్ వాడి -4 కేంద్రంలో శనివారం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు తగినంత విశ్రాంతి తీసుకోవాలని,ప్రతిరోజు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం తీసుకోవాలని, సీజన్ వారిగా దొరికే తాజా పండ్లను తీసుకోవాలని, ఐరన్ పోలిక్ యాసిడ్ కాల్షియం టాబ్లెట్లను తీసుకోవాలని, బిడ్డ పుట్టిన తర్వాత బిడ్డకు ముర్రుపాలు పట్టించవలనని, సూచనలు చేశారు. బిడ్డకు వెచ్చదనం కల్పించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని వివరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శివ నాగేంద్ర, స్కూల్ టీచర్ పద్మలత అంగన్వాడి ఆయా పార్వతి, గర్భిణీలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో నేరేడు గొమ్ము పీ.ఏ, పల్లి నూతన నగర కమిటీ ఎన్నిక

### -విద్యార్థులలో దేశభక్తి పెంపుతూ భారతదేశంలో విద్యార్థులని ఒక స్టూడెంట్ ఆర్మీల తయారు చేసే ఆర్గనైజేషన్ ఏబీవీపీ




**అక్షరవిజేత, దేవరకొండ** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేరేడు గోమ్ము పిఏ, పల్లి శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున నూతన నగర కమిటీనీ వెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఒక ప్రొఫెసర్ నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఆర్గనైజేషన్ నేడు చూసుకున్నట్లయితే 50 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచింది అంటూ విద్యార్థులలో దేశభక్తి నింపుతూ విద్యార్థులను దేశం గురించి ఆలోచించే విధంగా తయారు చేసే ఆర్గనైజేషన్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్

ఏబీవీపీ నేరేడు గోమ్ము ,పి.ఏ పల్లి నూతన కమిటీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు కళాశాలలో పాఠశాలల్లో ఏబీవీపీ సభ్యత్వం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నేరేడు గోమ్ము నూతన నగర కమిటీ కార్యదర్శిగా బుడియ పాక సన్నీ , జాయింట్ సెక్రటరీగా ఎన్. కీర్తన, ఎం. అనుష, ఏ. నందిని, సిహెచ్. అంజలి, పి. శివ, ఎం. రాజేష్, కే. రామకృష్ణ వైస్ ప్రెసిడెంట్ గా ఆర్. నిర్మల, కే. మహేశ్వరి, ఎన్. మహి, జి. స్పందన, కే. శ్రావణ్, పి. మహేష్, బి. శంకర్ నగర గర్ల్స్ ఇంచార్జ్ జై . మాధురి కె. కావేరి సోషల్ మీడియా ఇంచార్జ్ పి. పవన్ కుమార్ అలాగే నేరేడు కొమ్ము మోడల్ కళాశాల నూతన కమిటీ అధ్యక్షుడిగా పి. హరీష కళాశాల కార్యదర్శిగా జే అనిల్, జాయింట్ సెక్రటరీగా బి. శిరీష, ఏ. అశ్విని, టి. అంజలి, పి. వినోద్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ గా ఏ. దీపిక, పి. మౌనిక, కే .పూజిత మరియు పీ.ఏ పల్లి నూతన నగర కమిటీ కార్యదర్శిగా దమ్మోజు అమితేష్ జాయింట్ సెక్రెటరీగా మహాలక్ష్మి, ఆర్. రేణుక, అనూష, కిరణ్, జస్వంత్, అరవింద్ వైస్ ప్రెసిడెంట్ గా మల్లేశ్వరి, దీపిక, అశోక్ పీ.ఏ పెల్లి మోడల్ కళాశాల నూతన కమిటీ అధ్యక్షుడిగా సిహెచ్. కార్తీక్, సెక్రటరీగా బి. శివాని జాయింట్ సెక్రటరీగా కే. గణేష్ తదితరులని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండల్, అనిల్, అంజి తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేటలో ఆళ్లగడ్డ ఇంటిపై పిడుగుపాటు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో బారీ వర్షం కురుసింది. పట్టణంలోని తాళ్ల గడ్డ చెందిన లూనావత్ విజయ్ సింగ్ ఇంటిపై పిడుగు పడింది. ఆ ఇంట్లో 8 కుటుంబాలు నివసిస్తున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు కానీ 11ఫ్యాన్లు,3 టీవీలు కాలిపోయాయని బాధితులు తెలిపారు. ఒక్కసారిగా కురిసిన వర్షం వల్ల రోడ్లు జలమయమయ్యాయి.

# ఫీజ్ కట్టలేదని ఎగ్జామ్ రాయనియ్యని ఉపాధ్యాయులు.

**-విద్యాసంస్థలు ప్రారంభమై 4 నెలలకే 50% ఫీజ్ కట్టాలని పేరెంట్స్ పై ఒత్తిడి-**

**-ఇండియన్ ఐడ్స్ స్కూల్ పైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.**

**-బీజేపీ యువ నాయకులు పసుపులు ప్రశాంత్ ముదిరాజ్ డిమాండ్.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** పట్టణంలోని హాజీపల్లి వైపు ఉన్న ఇండియన్ ఐట్స్ స్కూల్ లో నేటికి 50% ఫీజు కట్టలేని పిల్లలను ఎగ్జామ్ రాయనియ్యకుండా నిలిపివేయటం జరిగిందని,యాజమాన్యం,పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,నిరసనకు దిగారు బీజేపీ యువ నాయకులు పసుపులు ప్రశాంత్ ముదిరాజ్..హాజీపల్లి వైపు ఉన్న ఇండియన్ ఐట్స్ స్కూల్ లో నేటికి 50% ఫీజు కట్టలేని కారణంగా పరీక్షకు హాజరు కానివ్వడం లేదని తెలుసుకున్న బీజేపీ యువ నాయకులు పసుపులు ప్రశాంత్, మిత్ర బృందం కలసి శనివారం మధ్యాహ్నం ఇండియన్ ఐట్స్ స్కూల్ గేట్ ముందు నిరసన,ధర్నాకు దిగారు.ఈ సందర్బంగా వారు మీడియాతో మాట్లాడుతూ,,,స్కూల్స్ ప్రారంభం అయ్యి 4 నెలలు కూడా కానిదే ఇప్పటికి 50% ఫీజు కావాలని ఒత్తిడి చెయ్యడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.పేరెంట్స్ స్పందించినప్పటికీ కూడా ఎగ్జామ్ రాయనియ్యకపోవటం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సిబిఎస్సి సిలబస్ అని చెప్పి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.పాఠశాలలో జాయిన్ అయ్యేటప్పుడు చెప్పే మాటలు వేరు, యాజమాన్యం చేసేది వేరేనని చెపుతున్నారు.కాని,ఈ స్కూల్ కి ఇంకా సీబీఎస్సీ పర్మిషన్ లేదని టాక్..10వ తరగతి పబ్లిక్ ఎగ్జామ్ గతంలో టాగూర్ స్కూల్ పేర మీద రాయించారని తెలిసిందని,పర్మిషన్ లేకుండానే నడపడమే కాకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నా సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని అంటూన్నారు.పీజులు కోసం ఒత్తిడి చేసి విద్యార్థులను పరీక్షలు రాయనివ్వకుండా ఒత్తిడి చేయడం దారుణమని,సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి,ఈ పాఠశాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఒకవేళ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేసి,జిల్లా కలెక్టర్ వరకు దృష్టిని తీసుకెళ్లేలా చేస్తామని హెచ్చరిస్తున్నారు...

# గణపతి లడ్డునుదక్కించుకున్న వి6 విలేకర్ పెద్దగోని నటరాజ్ గౌడ్!!



**అక్షర విజేత, శివంపేట.** శివ్వంపేట మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో గౌడ సంఘం యువకులు ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. లడ్డు వేలం పాటలోవి6 రిపోర్టర్ పెద్ద గోని నటరాజ్ గౌడ్ గణపతి లడ్డును 50 వేల రూపాయలకు వేలం పాటలో కైవసం చేసుకున్నారు. అనంతరం ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించరు.రెండవ సంవత్సరం కూడా ఇతను లడ్డూను కైవసం చేసుకున్నారు. రెండో సంవత్సరం కూడా లడ్డును కైవాసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని నటరాజ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొని శ్రీరాం గౌడ్, ఇసారపుసాయి గౌడ్, శివ గౌడ్, మాసంపల్లి సుశాంత్, బాసంపల్లి రాకేష్ గౌడ్, ఇస్సారపుపవన్ సాయి గౌడ్, మణిదీగౌడ్,జయంతి గౌడ్, బిట్టు గౌడ్, మందిర్ గౌడ్, సుప్రీత్ గౌడ్, విషిత్ గౌడ్, మాసంపల్లి యశ్వంత్ గౌడ్, పెద్దగోని సాయి గౌడ్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్లాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**-ప్రధానోపాధ్యాయుడు చేతులు మీదుగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ అందజేత**

**-ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన ఉంటుంది**

**-చెల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు. తుప్పలి ఆనంద్ కుమార్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా కులక్చర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు పేరెంట్స్ మీటింగ్ తుప్పలి ఆనంద్ కుమార్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన దుస్తులను ఉచితంగా పంపిణీ చేశామని ఆయన అన్నారు. పేరెంట్స్ మీటింగ్ అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల చేతుల మీదుగా విద్యార్థులకు ఈ దుస్తులను పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సరి చేస్తూ ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన వస్తువులను సమకూర్చడం అందరూ సమానంగా కనిపించాలని దుస్తులను పంపిణీ చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులలో డ్రెస్ కోడ్ అనేది అందరిని ఒకే కుటుంబంలో చూడటం విద్యార్థుల కావలసిన సౌకర్యాలు సమకూర్చడం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయడానికి బట్టి గ్రామాలలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాలుగా అర్హత కలిగిన ఉపాధ్యాయుల చేత బోధన చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని అన్నారు. విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలను ఉచిత నోట్ బుక్స్ లు, దుస్తులు కావలసిన వాటిని సమకూరుస్తూ పేదవారికి అండగా ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు. సామాన్య ప్రజలు తమ పిల్లల్ని చదివించాలంటే ఆర్థిక స్తోమత లేని కుటుంబాలకు ప్రభుత్వం ఈ రకంగా ఆదుకోవడం ఎంతో శ్రేయస్కరం అన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భారతమ్మ, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, గ్రామ పెద్దలు, అమృతయ్య, వెంకట్ రాములుగౌడ్,చెన్నయ్య, రామయ్య,చెన్నయ్య, శ్రీనయ్య,మొగులయ్య,శ్రీనివాస్ ,రాఘవేందర్ ,నరసింహులు ,కేశవులు,రాములు,పాఠశాల ఉపాధ్యాయులు,దత్తయ్య, శ్రీనివాస్ ,పద్మమ్మ,ఎల్లమ్మ, సుజాత, మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల స్పోర్ట్స్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన డి. వెంకటేశ్వర్లు గారికి ఘనమైన సన్మానం"ఉన్నత స్థానానికి.....

**క్రమశిక్షణయే పెట్టుబడి: స్పోర్ట్స్ ఆఫీసర్ డి. వెంకటేశ్వర్లు!!**





**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో స్పోర్ట్స్ ఆఫీసర్గా పదోన్నతి పొందిన డి. వెంకటేశ్వర్లు గారి కి ప్రిన్సిపల్ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం ఘనంగా చేయడం జరిగింది. ఒక ఫిజికల్ డైరెక్టర్ గా, ఒక అడ్మినిస్ట్రేటర్ గా, సోదర భావంతో అంకితభావంతో, పనిచేసి గురుకుల బాంధవులకు చెరగని ముద్ర వెంకటేశ్వర్లు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు, ఆయన ఉద్యోగ ప్రయాణంలో ఎన్నో జోనల్, స్టేట్ స్పోర్ట్స్ మిట్స్, రాష్ట్ర స్థాయి జాతీయస్థాయి పోటీల్లో సైతం చాంపియన్లుగా ఆణిముత్యాలుగా అవార్డులు రివార్డులు అందించిన ఘనత మన వెంకటేశ్వర్లు అని ఈ సందర్భంగా తెలియజేశారు. స్పోర్ట్స్ ఆఫీసర్ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా... ఎదుగుదల ఒకరి ఏడుపు... మరి ఎందరో అభిలాష.. వారి చిరకాల వాంఛ ఆకాంక్ష ఇప్పుడు మీ ముందు ఎన్నో ఒడిదడుగుల మధ్య సుదీర్ఘకాలం తర్వాత నా చెంతన చేరింది. నా ఓపిక నా శ్రమ, మీ అందరి ఆకాంక్ష మీ సహకారం ఇందుకు నిదర్శనం, నా ప్రియ శిష్యుల, అభిమానుల,నా మేలు కోరే.. నా శ్రేయోభిలాషుల మరియు నా గురుకుల విద్యార్థుల యొక్క శ్రేయస్సు నాకు ముఖ్యం ఏదైతే గురుతర బాధ్యతను సెక్రెటరీ మేడం నాకు ఈ అవకాశం ఇచ్చారు. ఆ బాధ్యతని నూటికి నూరుపాళ్ళు నివర్తిస్తానని ఏదో ఒకటి గురుకులానికి అందించి వెంకటేశ్వర్లు అనే ముద్రని శాశ్వతంగా నిలుపుతానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కార్యక్రమంలో ఇచ్చోడ ప్రిన్సిపల్ లక్ష్మీకాంతరావు ఎక్స్ ప్రిన్సిపల్ నరసింహ రావు స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ ప్రిన్సిపల్ గోవర్ధన్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, సురేష్, యోగేష్ దీక్షిత్, విశ్వనాథ్, జహీద్, పిటి,పి డి లు శ్రీనివాస్ ,ప్రతాప్ సత్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**అక్షర విజేత సిద్దిపేట** ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్ సంఘటన వివరాలు తెలియ పరుస్తూ శనివారంరోజు మధ్యాహ్నం 3:30 గంటల సమయమున సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ లో ఒక మహిళ తన తల్లి అనుకొని దిగిన నాలుగు సంవత్సరాల బాలుడు పేరు బెన్హర్, బాలుడు తల్లిదండ్రులు సిరిసిల్ల నుండి సికింద్రాబాద్ వెళ్ళుటకు ఆర్టీసీ బస్సు నెంబర్ వేములవాడ డిపోకు చెందిన టీఎస్08 జెడ్–0090 గల దానిలో పిల్లవానితో యుక్తంగా ఎక్కి ప్రయాణించుచుండగా మార్గమధ్యలో సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ లో బస్సు ఆగగానే పిల్లవాడు ఒక మహిళతో కిందికి దిగినాడు, అది చూసుకొని తల్లిదండ్రులు బస్సులో వెళ్ళిపోయినారు. పిల్లవాడు ఆ మహిళ దగ్గర ఉండి ఏడ్చుచుండగా పక్కనే ఉన్న ఆటో డ్రైవర్ డయల్ 100 కు కాల్ చేసి తప్పిపోయిన బాలుడు ఏడుస్తున్నాడని చెప్పగానే కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తమై వెంటనే ఆ మహిళ వద్ద ఉన్న టికెట్స్ ఆటో డ్రైవర్ తో వాట్సప్ చేయించుకుని, టికెట్ పై ఉన్న నెంబర్కు ఫోన్ చేయగా వేములవాడ డిపో మేనేజర్ ఫోన్ లిఫ్ట్ చేసి బస్సు నెంబర్ చెప్పగానే బస్సు కండక్టర్ మొబైల్ ఫోన్ నెంబర్ ఇచ్చినాడు, కంట్రోల్ రూమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ బిక్షపతి, వెంటనే కండక్టర్ కు ఫోన్ చేసి బాబు తల్లి ఉమా, తండ్రి పీటర్, ఎవరన్నా బస్సులో ఉన్నారా అని కనుక్కోమని చెప్పగానే కండక్టర్ కుకునూరుపల్లి వద్ద బస్సు ఆపి కనుక్కొని మీ అబ్బాయి ఎక్కడ ఉన్నాడని ఉన అడగగా బస్సు మొత్తం వెతికినారు కనపడలేదు.

మీ బాబు ప్రస్తుతం సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ పోలీసుల వద్ద ఉన్నాడని తెలుపగానే తల్లిదండ్రులు వెంటనే రిటర్న్ తిరిగి సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ కు రాగానే పూర్తి విచారణ జరిపి అబ్బాయిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది.అబ్బాయి తల్లిదండ్రులు ఉమా, పీటర్ మా తప్పిదం వల్లే బాబు బస్సు దిగిపోయాడని బాబులు క్షేమంగా అప్పగించినందుకు పోలీసులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. బాబును క్షేమంగా అప్పగించిన విషయం తెలుసుకొని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్ కంట్రోల్ రూమ్ సిబ్బందిని అభినందించారు. త్వరలో రివార్డ్ అందజేస్తామని తెలిపారు.ఇక్కడ ఏ ఆపద వచ్చినా డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

## పాండవుల సాయిలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్



**అక్షర విజేత నర్సంపేట/** దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లె గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు పాండవుల వెంకటేశ్వర్లు తండ్రి పాండవుల సాయిలు చనిపోవడంతో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ సాయిలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గోనెల నరహరి, జిల్లా కార్యదర్శి నీల సుధాకర్, పాండవుల రాంబాబు, డ్యాగల శ్యామ్ ప్రసాద్, ఈర్ల రాజు, పిట్టల రామస్వామి, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, ఈర్ల నరేష్, పాండవుల రాజేశ్వర్, లక్క మధునయ్య తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న స్వచ్ఛతా హి సేవా ప్రచారం.. ప్రత్యేక కార్యక్రమాలు.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గ్రామాల్లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా మండలంలోని దత్తాయిపల్లి,సంతాపూర్, చౌల్లపల్లి,, భైర్ ఖాన్ పల్లి,, కాకునూరు, మంగలి గూడ, లే మామిడి, నిర్ద వెల్లి,బొదునం పల్లి, లింగం ధన గ్రామాలలో స్వచ్ఛతా హి సేవా ప్రచారం నోడల్ అధికారులతో స్వచ్ఛతా హి సేవా ప్రచారంపై సమీక్ష సమావేశం నిర్వహించి పలు విషయాల పై అవగాహన కార్యక్రం నిర్వహించారు.స్వచ్ఛతా హి సేవా ప్రచారాన్ని ప్రోత్సహించడానికి వివిధ కార్యాలయాలను సందర్శిం చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## డెయిరీ ఉత్పత్తుల సరఫరాకు రెడీ.. టీటీడీకి తెలంగాణ విజయ డెయిరీ లేఖ..!




**అక్షరవిజేత,తెలంగాణ:** టీటీడీలో శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ పదార్థాలు వాడారన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో టీటీడీకి తెలంగాణ ప్రభుత్వ రంగ డెయిరీ సంస్థ 'విజయ డెయిరీ' లేఖ రాసింది. టీటీడీలో లడ్డూ ప్రసాదాల తయారీకి స్వచ్ఛమైన, నాణ్యమైన ఉత్పత్తులను సప్లయ్ చేయడానికి తాము సిద్ధమని పేర్కొంది. ఈ మేరకు టీటీడీ ఈఓ జే శ్యామలరావుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ లేఖ రాశారు.

'దేశమంతా పాలు, పాల ఉత్పత్తుల రంగంలో తెలంగాణ విజయ డెయిరీ ఎంతో ప్రసిద్ధి చెందింది. కస్టమర్లకు విలువైన, నాణ్యమైన ఉత్పత్తులు సప్లయ్ చేసిన చరిత్ర ఉంది. విజయ డెయిరీ ఉత్పత్తుల్లో నాణ్యత నిర్ధారించడంతోపాటు లక్షల మంది పాల రైతుల జీవనోపాధికి మా సంస్థ తోడ్పాటునిస్తోంది. టీటీడీకి అధిక నాణ్యతతో కూడిన నెయ్యి, ఇతర డెయిరీ ఉత్పత్తుల అవసరాలన్నీ తీర్చేందుకు మా సంస్థ సన్నద్ధంగా ఉన్నది. విజయ డెయిరీ.. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ కావడంతో నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల సరఫరా, వాటి స్వచ్ఛత, నాణ్యత, ధరల విషయంలో పూర్తిగా పారదర్శకంగా వ్యవహరిస్తుంది. టీడీటీ దేవస్థానానికి, భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించాలి' అని శ్యామలరావుకు సబ్యసాచి ఘోష్ రాసిన లేఖలో తెలిపారు.

## పార్టీల కతీతంగా పని చేస్తూ ..

# కమిటీ లక్ష్యాలను నెరవేరుస్తాం

– పీఏసీ కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ.



**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** పార్టీల కతీతంగా, నిష్పక్షపాతంగా పని చేస్తూ పీఏసీ కమిటీ లక్ష్యాలను సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని పీఏసీ కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఖాతాల సంఘం తొలి సమావేశం శనివారం శాసనమండలి కమిటీ సమావేశ మందిరములో పీఏసీ కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కమిటీ సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాష్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామారావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్ బలాల, కూనంనేని సాంబశివరావు, టి. జీవన్ రెడ్డి, టి. భాను ప్రసాద్ రావు, ఎల్. రమణ, సత్యవతి రాథోడ్, అకౌంటెంట్ జనరల్ పి. మాధవి, శాసన మండలి కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు హాజరయ్యారు. ముందుగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మెన్, సభ్యులకు అసెంబ్లీ స్పీకర్, కౌన్సిల్ ఛైర్మన్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, లెజిస్లేటివ్ సెక్రటరీ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన పీఏసీ ఛైర్మన్ మాట్లాడుతూ శత వసంతాలు పూర్తి చేసుకున్న ఈ ప్రభుత్వ ఖాతాల సంఘానికి తనను ఛైర్మన్ గా నియమించడం గర్వంగా భావిస్తున్నానని అన్నారు. అత్యంత ప్రాధాన్యత గల ప్రభుత్వ లెక్కల కమిటీ ( 2024 - 25 ) ఛైర్మన్ గా తననూ నియమించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా, నిష్పక్షపాతంగా పనిచేసి కమిటీ తన కర్తవ్యాలను నెరవేర్చేందుకు మరియు లక్ష్యాలను సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. వివిధ పద్దుల కింద ప్రభుత్వ వ్యయం కొరకు మంజూరు చేసిన నిధులను సక్రమంగా వెచ్చించారా లేదా అధిక వ్యయం చేసారా, ఒక వేళ అధిక వ్యయం చేస్తే అందుకు దారితీసిన పరిస్థితులు మొదలగు విషయాలను కమిటీ పరిశీలించ వలసి ఉంటుందని అన్నారు. ప్రజలు వివిధ రూపాలలో ప్రభుత్వానికి జమ చేసిన మొత్తం ను రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి సక్రమంగా ఉపయోగిస్తున్నారా లేదా అని అనునిత్యం ప్రభుత్వ ఖాతాలపై ఆడిట్ చేస్తూ, ప్రభుత్వ దుభారా కట్టడికి తీసుకోవలసిన పొదుపు చర్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. నేటి ఆధునిక ప్రభుత్వాలకు సంక్షేమం మరియు అభివృద్ధి రెండు కళ్ల లాంటివని, పేద ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తుందని తెలిపారు. వివిధ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి సంక్షేమ పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి కమిటీ తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా తెలపాలని పేర్కొన్నారు. కాగ్ నివేదిక లలో వివిధ శాఖల వారీగా లేదా సంవత్సరాల వారీగా పేర్కొన్న ఆడిట్ లపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై కమిటీ సమావేశంలో చర్చించి కమిటీ సభ్యుల అభిప్రాయం ప్రకారంగా తదుపరి కార్యాచరణ రూపొందిచుకోవడం జరుగుతుందని చెప్పారు.

శాసన పరిషత్తు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అత్యంత ప్రాధాన్యత గల కమిటీ. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పీఏసీ కమిటీ చైర్మన్ మరియు సభ్యులందరికీ సముచిత ప్రాముఖ్యత ఉందని, నిధులను ఖర్చు చేయడంలో జరుగుతున్న జాప్యం, నిరుపయోగమైన ఖర్చులపై సంబంధిత శాఖాధికారులను ప్రశ్నించి, వివరణ కోరే అధికారం కమిటీకి ఉందని అంటూనే పీఏసీ కమిటీ సభ్యులందరు కమిటీ నిర్వహించే ప్రతి సమావేశానికి తప్పకుండా హాజరై తమ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. అప్రాప్రియేషన్ అకౌంట్స్ మరియు ఆడిట్ రిపోర్టులను పరిశీలించే విషయంలో అకౌంటెంట్ జనరల్ కమిటీకి అవసరమైన మార్గనిర్దేశనం చేస్తూ, పూర్తి సహాయ, సహకారాలను అందజేయాలని సూచించారు. అంతే కాకుండా ఆయా అంశాలపై క్షుణ్ణంగా చర్చించే నిమిత్తం అవసరమైన మేరకు సబ్ కమిటీలను కూడా ఏర్పాటు చేసుకునే అవకాశం కమిటీకి ఉందని ఆయన తెలిపారు.

సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ సీనియర్లు,



అనుభవజ్ఞులు కమిటీలో ఉన్నారని అన్ని కమిటీల మాదిరిగా కాకుండా పీఏసీ బాధ్యతలు భిన్నంగా ఉంటాయని, శాసనసభ ఆమోదం పొందిన కేటాయింపు లలో ప్రతి శాఖ ఎంత ఖర్చు పెడుతుందనే విషయాన్ని కమిటీ పరిశీలిస్తుందని తెలిపారు. పీఏసీ కమిటీ అన్ని ప్రభుత్వ శాఖలపై సమీక్షను నిర్వహించ వచ్చని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, నిధులను ఖర్చు చేయడంలో జరిగే అవకతవకలు మరియు లోపాలను ఎత్తిచూపుతూ, ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి కి దోహద పడాల్సిందిగా ఆయన కమిటీ సభ్యులందరినీ కోరారు.

శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పీఏసీ మినీ అసెంబ్లీ లాంటిదని, ఉభయ సభలు సంవత్సరమంతా సమావేశాలు నిర్వహించ లేవు కాబట్టి శాసనసభ కమిటీలు నిరంతరం క్రియాశీలకంగా ఉంటాయని, అందుకే ప్రజాస్వామ్యంలో కమిటీ వ్యవస్థను సూక్ష్మ శాసన వ్యవస్థగా అభివర్ణిస్తారని అన్నారు. శాసనసభ నియమావళి ప్రకారమే ప్రతిపక్ష సభ్యుడిని పీఏసీ చైర్మన్ గా నియమించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లోని అన్ని శాఖలకు కెటాయించిన బడ్జెట్ ను నియమాలకు అనుగుణంగా వ్యయం చేశారా లేదా అని కూడా తనిఖీ చేసే అధికారం ఈ ఒక్క కమిటీకి మాత్రమే ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ లెక్కల కమిటీ భారతదేశంలో మొదటి సారిగా 1919లో మాంటేగ్ చేమ్స్ ఫర్డ్ సంస్కరణల సిఫారసుల మేరకు 1921లో ప్రారంభించడం జరిగిందని, ఆ ఆడిట్ పేరాలను పబ్లిక్ అకౌంట్స్ కమిటీ టేకప్ చేసి, సంబంధిత శాఖాధికారుల వివరణ తీసుకున్న తరువాత, దానితో తృప్తి చెందినట్లయితే ఆయా పేరాలను డ్రాప్ చేయడం గాని, లేదా వాటిపై తదుపరి చర్యలకు సిఫారసు చేసి, కమిటీ తన నివేదికను ఉభయ సభల ముందుంచడం జరుగుతుందన్నారు. తదనంతరం ఆ సిఫారసులను ఆయా శాఖలకు పంపి వాటిపై తీసుకున్న చర్యల పై నివేదికను సమర్పించడానికి ఆదేశించడం జరుగుతుందని తెలిపారు. అలాగే భారత రాజ్యాంగంలోని 151(2) అధికరణం క్రింద సభా సమక్షంలో ఉంచిన లెక్కలు లేదా విషయాలు లేదా ఖాతాలను నిర్దేశించిన విధంగా వ్యయం చేశారా లేదా అనే విషయాన్ని ఈ కమిటీ పరిశీలిస్తుందని అన్నారు.

ఈ సమావేశానికి హాజరైన సభ్యులు తమ అమూల్యమైన అనుభవాలను పంచుకుంటూ, కమిటీ తరచుగా సమావేశం నిర్వహించి ఆడిట్ పేరాలను క్షణ్ణంగా పరిశీలించి తగు నివేదికలను సమర్పించే విధంగా చూడాలని ఆయన ఛైర్మన్ ను కోరారు. కమిటీ పనితీరు ఇతర కమిటీల కన్నా మెరుగైన రీతిలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

అకౌంటెంట్ జనరల్ పి. మాధవి మాట్లాడుతూ గత పది సంవత్సరాలకు సంబంధిచిన ఎన్నో ఆడిట్ పేరాలు ఇంకా అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపారు. అదే విధంగా కమిటీ సమర్ధవంతంగా పనిచేయడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

శాసన మండలి కార్యదర్శి డాక్టర్ వి. నర్సింహా చార్యులు మాట్లాడుతూ నూతన పీఏసీ కమిటీ చైర్మన్ మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సమావేశానికి హాజరైన ఆహుతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# కార్పొరేట్ కాలేజీలకు దీటుగా కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల.

**-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రాండ్ గా ఫ్రెషర్స్ డే వేడుకలు**

**-డిఈఓ.వెంకటరమణ పిలుపు.**

**-ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు చదవండి:ప్రిన్సిపాల్ రామిరెడ్డి సందేశం.**




**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి, జీవితంలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు డిఈఓ.వెంకట రమణ,ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి.శనివారం కల్వకుర్తి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి వెంకటరమణ,మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షేక్,బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల,ప్రసూన హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ,,,కార్పొరేట్ కళాశాలలకు దీటుగా కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈ జిల్లాలోనే అత్యధిక విద్యార్థులతో పాటు చక్కటి యూనిఫామ్ ధరించి చక్కటి విద్యను అందింపజేస్తూ పూరి గుడిసెలో ఉన్న పేదింటి విద్యార్థులకు స్టేట్ లెవల్ చక్కటి ర్యాంకులు తెప్పించి స్టేట్ లెవెల్ బెస్ట్ కాలేజీగా ఎదుగుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంకితభావంతో ఉన్న అధ్యాపక బృందము ఆదర్శవంతమైన ప్రిన్సిపాల్ ఆణిముత్యాలంటి విద్యార్థులతో కళాశాల వర్ధిల్లుతున్నదన్నారు.కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షేక్ మాట్లాడుతూ,,,చిన్న వయసులోనే ఐదు జాబులు సాధించాను అయినా సివిల్స్ సాధించలేకపోయానని ఒక తపన నాలో ఉంది విద్యార్థులు మేరు ఒక ఉన్నతమైన లక్ష్యం ఎంచుకొని కళాశాలకు గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని పేర్కొన్నారు.తెలంగాణ పసందైన పల్లె జానపదాలు,దేశభక్తితో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఆలరింపజేశాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ వేణయ్య, రమాకాంత్,సదానందం గౌడు ,శ్రీనివాస్,భీమేష్,రాజేష్ ,బాలరాజ్, మల్లికార్జున్ ,లక్ష్మీ కాంత్ సాగర్ ,లక్ష్మయ్య, నర్సింలు మొదలగు విద్యార్థులు పాల్గొన్నారు...

# మూడు రోజులు భారీ వర్షాలు ప్రజల ప్రాంతం ఉండాలి కేఎల్ఆర్

**-అధికారులు అందుబాటులో ఉండాలని**

**కార్యాలయ సిబ్బందికి అమెరికా నుంచి కేఎల్ఆర్ ఆదేశం**

**అక్షర విజేత మహేశ్వరం** మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు.. గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు విజ్ఞప్తి చేశారు కిచ్చెన్న.

లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తప్పా బయటకు రావొద్దన్నారు కేఎల్ఆర్.

విద్యుత్, మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు లక్ష్మారెడ్డి.

ప్రకృతి విపత్తుల కారణంగా రోడ్లు, డ్రెయినేజీలు పొంగి పొర్లుతున్నాయని వాటిని సరిచేస్తామని హామీ ఇచ్చారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.



మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు 24/7 అందుబాటులో ఉండాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు కేఎల్ఆర్.

# అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాము.

**-ఎఫ్.సీఎన్.అనాథ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** అన్నదానం చేయడం అందరికి రాదని,అది రావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు షాద్ నగర్ పట్టణానికి చెందిన వేణుగోపాల్ ట్రేడర్స్ యజమాని,ఆకుల కృష్ణయ్య కుమారుడు వేణు గోపాల్ వారి చిన్న కుమారుడు ఆకుల క్రిత్విక్ సాయి మెదటి పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని బైపాస్ వద్ద ఉన్న ఎఫ్.సీఎన్.అనాథ వృద్ధాశ్రమంలో గురువారం నాడు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాతలు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా వృద్ధులకు,వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే,ఒక్కరోజైనా వారికి సంపూర్ణ ఆహారాన్ని అందించడం నాకు సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాగే ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని అన్నారు.మరియు ఆశ్రమంలోని వృద్దులకు ఒక నెలకు కావలసిన సబ్బులు మరియు ఇతర వస్తువులు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఆ సందర్భంగా తన పెద్ద కుమారుడు కుశాల్ మాట్లాడుతూ అవ్వ తాతలకు ఎంతో ధైర్యాన్ని నింపే మాటలతో పాటు నీకు కావలసినవన్నీ మేము ఇస్తామని చెప్పడము ఆశ్చర్యాన్ని కలిగించింది. కుషాల్ ఢిల్లీ వరల్డ్ స్కూల్లో మొదటి తరగతి చదువుచున్నాడు. కుషాల్ మాటలు యాజమాన్యంతో పాటు అవ్వ తాతలకు ఎంతో ఆనందం, మరియు ఆశ్చర్యాన్ని కలిగించాయి.మరియు తన పుట్టినరోజు కూడా ఆశ్రమం లో నే జరిపించాలని తల్లితండ్రులను కోరడం సమాజం ఒక పాటం గా నేర్చుకోవచ్చు.ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, చిత్త థామస్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సిస్టర్ సుపీరియర్ జీవనంద తదితరులు ఉన్నారు...

# గ్రామీణ వైద్యుల పై వైద్య అధికారులు దాడులు ఆపాలి.

**-అక్షర విజేత నర్సంపేట/** గ్రామీణ ప్రాంతాలలో మధ్యరాత్రి ప్రజలకు ఆరోగ్యపరంగా ఏ కష్టం వచ్చినా మేము ఉన్నాము.. అని ప్రజలకు సేవ చేసే వారు గ్రామీణ వైద్యులు అర్ధరాత్రి ఆపదను కాపాడేవారు ఆర్ఎంపీ వైద్యులు మాత్రమే వారు. ప్రజలతో మమేకమై. ప్రజల ఆరోగ్య కష్టాలలో గత కొన్ని ఏళ్ల.. ( తాతల తండ్రుల నుండి ) ప్రజలు కాపాడుకుంటూ వస్తున్నారు.. . ప్రజల దగ్గర డబ్బులు ఉన్నా లేకున్నా.. సేవ చేస్తూ ఉంటారు.



.. కార్పొరేట్ హాస్పిటల్ కి వెళ్తే.. మొట్టమొదట డబ్బులు డిమాండ్ చేసి వసూలు చేస్తారు..
కొన్ని ఏళ్ల నుండి... ఆర్ఎంపి వృత్తిలో.
సేవ్ చేస్తూ వారి కుటుంబాన్ని. పోషించుకుంటున్నారు. పేద ప్రజల కు దేవుళ్ళుగా గ్రామీణ వైద్యులను ప్రజలు భావిస్తూ ఉంటారు.. ప్రభుత్వం వారిని గుర్తించి.. ప్రభుత్వపరంగా శిక్షణ ఇచ్చి.
ప్రజలకు సేవ చేసే విధంగా. ప్రభుత్వం చర్య తీసుకోవాలని. ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# స్పందనకు వందనం.

**అక్షర విజేత కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు,సిబ్బంది..**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** మున్సిపాలిటీనా లేక మురికి పాలిటా? అంటూ షాద్ నగర్ మున్సిపాలిటీలోని రామ్ మందిర్ కాలనీలో తొలగించని చెత్త చెదారం పై "అక్షర విజేత" కథనానికి ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు స్పందించారు..దీంతో "అక్షరవిజేత" పాత్రికేయునికి కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు సెల్ఫోన్ ద్వారా సమస్య తెలుసుకుని,శనివారం మధ్యాహ్నం సిబ్బందిని పంపించి,షాద్ నగర్ మున్సిపాలిటీలోని రామ్ మందిర్ కాలనీ గల్లీలో సిబ్బందితో కలిసి చెత్తను తొలగించారు.దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూన్నారు...



# తండ్రి వైద్య ఖర్చులకై, అప్పుల పాలై కొడుకు మృతి... హలవాత్ శ్రీనివాస్...



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని తుజాల్ పూర్ గ్రామంలో గల అర్జున్ తాండాకి చెందిన హళావత్ శ్రీనివాస్ 41 సంలు వృత్తి వ్యవసాయం చేస్తూ జీవనం కోనాసగిస్తుందే వాడు తన తండ్రి అగు హలావత్ లచ్య ఆరోగ్యం బాగాలేనందున ఆసుపత్రులలో చూపించడం వలన దాదాపు నాలుగు లక్షల వరకు అప్పు అయినవి అట్టి అప్పు ఎలా తీర్చాలనే మనోవేదనతో గత కొన్ని రోజులుగా బాధపడుతూ ఉండేవాడు ఇట్టి క్రమంలో తన భార్య అగు హలావత్ లక్ష్మి కి బాత్రూం వస్తుందని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్ళినాడు తిరిగి ఎంతసేపటికి రాలేదు అతని గురించి వెతుకుతుండగా తెల్లవారుజామున 6 గంటల సమయంలో తన ఇంటి వెనకాల గల తన పొలంలో గల చెట్టుకి ఉరివేసుకొని వ్రేలాడుతూ చనిపోయి ఉన్నాడు అని తన భార్య యగు హలవత్ లక్ష్మి ఫిర్యాదు మేరకు నర్సాపూర్ యస్ ఐ
లింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజేంద్రనగర్ లో దంచికొడుతున్న భారీ వర్షం



**అక్షర విజేత రాజేంద్రనగర్** రాజేంద్రనగర్ లో ఇటీవలే శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో తడిసి ముద్దైన రాజేంద్రనగర్ నియోజకవర్గం లో మళ్లీ శనివారం భారీ వర్షం మొదలైంది. సాయంత్రం 7. గంటల సమయంలో వాన ఆరంభమైంది. నగరవ్యాప్తంగా వర్షం పడుతోంది.

ఆరంగర్ శివరాంపల్లి ఉప్పర్ పల్లి అత్తాపూర్ ప్రాంతాల్లో కుండపోత వర్షం పడుతోంది. సన్ సిటీ బండ్లగూడ నార్సింగి మణికొండ మైలార్ దేవ్ పల్లి కాటేదాన్ బాబుల్ రెడ్డి నగర్ కూడా వర్షం కురుస్తోంది. సాయంత్రం 7 గంటల వరకు వాతావరణం కాస్త పొడిగానే కనిపించింది. అయితే ఒక్కసారిగా మార్పు వచ్చింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉదయం ఎండగా ఉన్నప్పటికీ సాయంత్రానికి పరిస్థితి మొత్తం మారిపోయింది...

అనూహ్యంగా భారీ వర్షం పడుతుండడంతో రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి లో మళ్లీ ట్రాఫిక్ సమస్య మొదలైంది. ఎక్కడికక్కడ రోడ్లపై వరద పారుతుండడంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా ఉద్యోగులు, కాలేజీ విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయం కావడంతో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంది..

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com